FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

## విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121

ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :138 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ గురువారం- 08 - జనవరి - 2026

## మోదీని ట్రంప్ కిడ్నాప్ చేస్తారా అన్న కాంగ్రెస్ నేత.. బీజేపీ స్పందన



వెనిజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిన అమెరికా

మన దేశంలో కూడా ఇలాగే జరిగితే పరిస్థితి ఏమిటన్న చవాన్

దేశ ప్రతిష్టను అవమానించడమే అంటూ బీజేపీ మండిపాటు

ఢిల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చవాన్ చేసిన ఒక వ్యాఖ్య ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వెనిజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా ఆర్మీ ఆపరేషన్‌లో పట్టుకుని తీస్కుళ్లిన సంగతి అందరికీ తెలుసు. డ్రగ్స్ కేసుల్లో ఆరోపణలు ఉన్న మదురోను ట్రంప్ ఆదేశాల మేరకు యూఎస్ బలగాలు బంధించాయి. దీన్ని ఉదాహరణగా తీసుకుని చవాన్ మాట్లాడుతూ... వెనిజువెలాలో జరిగినట్టు భారత్‌లోనూ జరిగితే? పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మిగతా..2లో

## వీధి కుక్కల కేసు విచారణలో సుప్రీం కీలక వ్యాఖ్యలు



కుక్క ఏ మూడ్ లో ఉందో ఎవరూ

ఊహించలేరన్న సుప్రీం ధర్మాసనం

కరిచినా, కరవకున్నా కుక్కల వల్ల

రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యాఖ్య

వీధుల్లో, స్కూల్స్, విద్యా సంస్థల పరిసరాల్లో

కుక్కలు ఉండాల్సిన అవసరమేంటని ప్రశ్న

ఢిల్లి : వీధి కుక్కలు ఎప్పుడు కరుస్తాయనే విషయం ఎవరూ ఊహించలేరని, వాటి మూడ్ ను అర్థం చేసుకోలేరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. మిగతా..2లో

### ఖమ్మం జిల్లా మంత్రులపై

## కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



- జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపణ
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లకు సర్పంచ్ ఎన్నికలు జరిగాయని వెల్లడి
- బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్‌లను గెలుచుకుందని వెల్లడి

హైదరాబద్: ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మిగతా..2లో

### ఖమ్మంలో బీఆర్ఎస్‌కు మరో షాక్.. రేవంత్ రెడ్డి సమక్షంలో

## కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు

- ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఐదుగురు కార్పొరేటర్లు
- తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి



హైదరాబాద్: ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఆ పార్టీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విదితమే. మరో ముగ్గురు కార్పొరేటర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్పొరేటర్లు ధనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇదివరకే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు సీహెచ్ లక్ష్మ, జి. చంద్రకళ, డి. సరస్వతి, అమృతమ్మ, ఎం.శ్రావణి కూడా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

### రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూనివర్సిటీ

## భూములను టార్గెట్ చేస్తోంది

యూనివర్సిటీ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.




హైదరాబాద్: : రెండేళ్లలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం విశ్వవిద్యాలయాల భూమును పదే పదే టార్గెట్ చేస్తోందని మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ చర్యల వల్ల విద్య, పరిశోధనల పట్ల ప్రభుత్వ ఆలోచనపై సందేహాలు వ్యక్తం అవుతున్నయన్నారు. ఈవాళ ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేసిన హరీశ్ రావు.. తొలుత ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయాల నుంచి 100 ఎకరాలకు పైగా భూమిని బలవంతంగా

## నెతన్యాహుకు ప్రధాని మోదీ ఫోన్- ఉగ్రవాదంపై పోరు, ప్రాంతీయ పరిస్థితులపై చర్చలు





- ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు మోదీ ఫోన్ కాల్
- భారత్, ఇజ్రాయెల్ సంబంధాల గురించి చర్చలు
- నెతన్యాహు, ఇజ్రాయెల్ వాసులకు న్యూ ఇయర్ విషెస్ చెప్పిన భారత ప్రధాని

ఢిల్లి : ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ లో మాట్లాడారు. మిగతా..2లో

### ఫ్రాన్స్ అధ్యక్షుడు తనను

## ప్రాధేయపడ్డారంటూ ట్రంప్ హేళన

- "ప్లీజ్, డొనాల్డ్ ట్రంప అంటూ తనను బతిమాలాడాడన్న ట్రంప్
- రిపబ్లికన్ చట్టసభ సభ్యుల సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యలు
- ఔషధ ధరల పెంపు విషయంలో ప్రాధేయపడినట్లు వెల్లడి



ఢిల్లి : ఒకానొక సందర్భంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ తనను ప్రాధేయపడ్డారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఔషధ ధరల పెంపు గురించి ప్రస్తావిస్తూ మేక్రాన్‌ను ఆయన హేళన చేశారు. "ప్లీజ్, డొనాల్డ్ ట్రంప అంటూ మేక్రాన్ తనను బతిమాలారని రిపబ్లికన్ చట్టసభ సభ్యుల సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యానించారు. గతంలో ఇరువురి మధ్య జరిగిన సమావేశాన్ని ఆయన ప్రస్తావించారు.ఫ్రాన్స్ ఔషధ ధరలను మూడింతలు పెంచాలని తాను మేక్రాన్‌ను కోరినట్టు, అయితే ఆయన తొలుత అందుకు అంగీకరించలేదని ట్రంప్ తెలిపారు. దాంతో ఫ్రాన్స్ నుంచి దిగుమతి అవుతోన్న వస్తువులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించినట్లు ఆయన వెల్లడించారు. దీంతో మేక్రాన్ తన డిమాండ్లకు అంగీకరించవలసి వచ్చిందని ట్రంప్ పేర్కొన్నారు. టారిఫ్‌ల గురించి హెచ్చరించిన తర్వాత మేక్రాన్ తనను ప్రాధేయపడ్డారని ట్రంప్ అన్నారు. ఒక ఒప్పందం కుదిరిందని, ఔషధాల ధరలను తాను కోరుకున్నంత పెంచుతానని, కానీ ఈ విషయం తమ ప్రజలకు చెప్పవద్దని మేక్రాన్ బతిమాలినట్లు ట్రంప్ తెలిపారు. ఫలితంగా, 10 డాలర్లు ఉన్న మిగతా..2లో

### నాడు ఇందిరమ్మ ధైర్యం

## నేడు మోదీ భయం

- ట్రంప్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం
- 'సార్, ప్లీజ్ మిమ్మల్ని కలవొచ్చా' అని మోదీ అడిగారట
- పాత వీడియోతో ప్రధానిపై రాహుల్ విమర్శలు



ఢిల్లి : ప్రధాని నరేంద్ర మోదీ తనను కలవడానికి "సార్, ప్లీజ్ నేను మిమ్మల్ని చూడొచ్చా?" అని బతిమాలినట్లుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడటంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "తేడా గమనించండి సార్ జీ!" అంటూ మోదీని ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నాడు అమెరికా బెదిరింపులకు ఏమాత్రం భయపడని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎక్కడ? నేడు అమెరికా అధ్యక్షుడి ముందు చేతులు కట్టుకు నిల్చున్న నరేంద్ర మోదీ ఎక్కడ? అంటూ రాహుల్ ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఆయన ఒక పాత వీడియోను మిగతా..2లో

## కోట్ల ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కడుపు తీపిని చంపిన భార్య...

భర్తను హతమార్చి గుండెపోటుతో మృతి చెందినట్లు నాటకం...

భార్య, ప్రియుడి పక్కా ప్లాన్ బయటపెట్టిన పోలీసులు....

పోలీసుల విచారణలో నిజామాబాద్‌లో వెలుగుచూసిన భయానక కుట్ర...





నిజామాబాద్/జనవరి07(ఆకాంక్ష) : అవిశ్వాస బంధాలు ఉ సమాజాన్ని కుదిపేస్తున్న భయానక హత్య వెనుక ఉన్న నాటకాన్ని నిజామాబాద్ జిల్లాలో ఇటీవల వెలుగులోకి వచ్చిన ఓ హత్య కేసు కేవలం నేర ఘటనగా మాత్రమే కాకుండా, నేటి సమాజంలో వేగంగా పెరుగుతున్న అవిశ్వాసం, లోభం, విలువల పతనానికి అద్దం పట్టే ఉదాహరణగా మారింది. భర్త మృతి సహజమేనని మొదట నమ్మించిన ఈ ఘటన, పోలీసు దర్యాప్తుతో ఒక్కొక్కటిగా బయటపడుతున్న నిజాలతో సంచలనంగా మారింది.పల్లటి రమేష్ మృతి వార్త బయటకు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులు, బంధువులు దీన్ని గుండెపోటుతో సంభవించిన సహజ మరణంగానే భావించారు. సాధారణ కుటుంబానికి చెందిన రమేష్‌పై ఎవరూ పెద్దగా అనుమానం వ్యక్తం చేయలేదు.

అయితే కాలక్రమేణా కొన్ని అనుమానాస్పద విషయాలు బయటపడటంతో ఈ ఘటన మరో మలుపు తిరిగింది.మృతుడి పేరుపై రూ.2 కోట్లకు పైగా ఉన్న ఇన్సూరెన్స్ పాలసీలు, భార్య సౌమ్య ప్రవర్తన, ఆమెకు ఉన్న వివాహేతర సంబంధంపై చర్చలు మొదలయ్యాయి. ముఖ్యంగా భర్త మరణానంతరం ఇన్సూరెన్స్ డబ్బులపై ఆమె చూపిన ఆసక్తి కుటుంబ సభ్యుల్లో అనుమానాలను మరింత పెంచింది.ఈ అనుమానాలే చివరకు మృతుడి తమ్ముడిని పోలీసుల్ని ఆశ్రయించేందుకు దారితీశాయి. అతడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు, తొలుత సహజ మరణంగా నమోదు అయిన కేసును లోతుగా పరిశీలించారు. మృతదేహానికి రీఉపోస్టుమార్టం నిర్వహించడంతో అసలు నిజం వెలుగులోకి వచ్చింది.పోస్టుమార్టం నివేదికలో గుండెపోటుతో మరణించాడని చెప్పేందుకు సరైన ఆధారాలు లేకపోవడం,గొంతు నులిమిన గుర్తులు కనిపించడం,నిద్రమాత్రల వినియోగంపై సంకేతాలు లభించడం కేసును పూర్తిగా కొత్త దిశలో నడిపించాయి. పోలీసులు సాంకేతిక ఆధారాలు, కాల్ రికార్డులు, ఆర్థిక లావాదేవీలను పరిశీలించగా సౌమ్యకు దిలీప్ అనే వ్యక్తితో సన్నిహిత సంబంధం ఉన్నట్లు తేలింది.పోలీసుల విచారణలో బయటపడిన వివరాలు మరింత భయానకంగా ఉన్నాయి. భర్తతో కలిసి జీవించాలన్న ఆలోచన కంటే, వివాహేతర సంబంధానికి అడ్డు తొలగించుకోవడమే లక్ష్యంగా భార్య సౌమ్య తన ప్రియుడు దిలీప్‌తో కలిసి పక్కా ప్రణాళిక రచించినట్లు పోలీసులు గుర్తించారు.



అందుకు తోడు, భర్త పేరుపై ఉన్న కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులు ఈ హత్యకు ప్రధాన ప్రేరణగా మారాయి. పథకం ప్రకారం రమేష్‌కు నిద్రమాత్రలు ఇచ్చి స్పృహ కోల్పోయేలా చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేశారు. అనంతరం ఇది గుండెపోటుతో సంభవించిన సహజ మరణమేనని అందరినీ నమ్మించే ప్రయత్నం చేశారు. ఈ దశలోనే సమాజంలో ఉన్న నమ్మక బంధాలను తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎలా ఉపయోగించుకున్నారో స్పష్టంగా కనిపిస్తుంది. మొదట పోలీసుల ముందు తప్పించుకునేందుకు ప్రయత్నించిన సౌమ్య, దిలీప్‌లు విచారణలో చివరకు హత్య చేసిన విషయాన్ని అంగీకరించారు.

### గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుపై

## పవన్ సమీక్ష

### తీర ప్రాంత అడవులకు రక్షణ




- తీరప్రాంతాలను పర్యావరణపరంగా
- మరింత బలంగా మార్చడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం
- ఆ ప్రాంతానికి మహర్దశ - రాష్ట్రంలో నోటిఫై కాని మడ అడవులు 10 వేల ఎకరాల విస్తీర్ణంలో

## మొదటి పేజి తరువాయి

### కోట్ల ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కడుపు తీపిని చంపిన భార్య...

ఇన్సూరెన్స్ డబ్బులు చేతికి వస్తే కొత్త జీవితం ప్రారంభించవచ్చన్న ఆశే తమను ఈ అఘాయిత్యానికి దారి తీసిందని విచారణలో ఒప్పుకున్నారు. ఈ ఘటన ఒక్క కుటుంబాన్ని మాత్రమే కాదు, సమాజాన్నే ఆలోచనలో పడేసింది. డబ్బు కోసం, అక్రమ సంబంధాల కోసం, జీవిత భాగస్వామినే హతమార్చే స్థాయికి మనుషులు దిగజారుతున్న పరిస్థితి ఎటు తీసుకెళ్తోంది అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇటీవలి కాలంలో ఇలాంటి ఘటనలు రాష్ట్రంలోనే కాదు, దేశ వ్యాప్తంగా కూడా పెరుగుతున్నాయి. ఇన్సూరెన్స్ డబ్బుల కోసం, ఆస్తుల కోసం, వ్యక్తిగత స్వార్థాల కోసం ప్రాణాలు తీసే ధోరణి సమాజంలో నైతిక విలువల పతనాన్ని స్పష్టంగా చూపిస్తోంది. కుటుంబం అన్న భావన, దాంపత్యం అన్న విశ్వాసం క్రమంగా అర్థం కోల్పోతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ కేసులో పోలీసులు నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఇన్సూరెన్స్ కంపెనీల పాత్ర, పాలసీల నిర్వహణలో జరిగిన లోపాలు, మరెవరైనా ఈ కుట్రలో భాగస్వాములా అనే అంశాలపై పోలీసులు మరింత లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకున్న ఈ హత్య కేసు, నేరం ఎలా ఆలోచనల నుంచే మొదలవుతుందో, లోభం ఎలా మనిషిని అంధుడిని చేస్తుందో చూపించే హెచ్చరికగా నిలుస్తోంది. సమాజం ఈ తరహా ఘటనల నుంచి పాఠాలు నేర్చుకొని, విలువలు, నమ్మకం, మానవ సంబంధాల ప్రాధాన్యతను తిరిగి గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న సందేశాన్ని ఈ ఘటన బలంగా ఇస్తోంది.

## సాక్షి' దిన పత్రికపై పరువు నష్టం దావా కేసు.. మంత్రి నారా లోకేష్ క్రాస్ ఎగ్జామినేషన్

పరువు నష్టం దావా కేసులో ఇవాళ క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. విశాఖపట్నం 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో ఈ విచారణ సాగింది. కేసు విచారణ నిమిత్తం నిన్న విశాఖపట్నం వెళ్లిన మంత్రి నారా లోకేష్ ఇవాళ జిల్లా కోర్టుకు హాజరై, సాక్షి తరఫు న్యాయవాదులు నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌కు సమాధానమిచ్చారు. ఈ కేసుకు సంబంధించి ఇది మూడోసారి జరిగిన క్రాస్ ఎగ్జామినేషన్ కావడం విశేషం. విచారణ అనంతరం, 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి కేసును ఈ నెల 21వ తేదీకి వాయిదా వేశారు. ఇలా ఉండగా, 2019లో 'సాక్షి' దిన పత్రికలో ప్రచురితమైన కథనంపై లోకేష్ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సదరు కథనం తప్పులు, కుట్రతో కూడుకున్నదని, ఇది.. తన పరువుకు నష్టం కలిగించే విధంగా ఉందని లోకేష్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇందుకు లోకేష్ రూ.75 కోట్ల పరిహారం డిమాండ్ చేస్తూ కోర్టుక్కారు. ఈ కేసు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. 'సాక్షి' పత్రిక యాజమాన్యం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సంబంధించినది కావడంతో మరింత ఆసక్తికరంగా మారింది. తదుపరి విచారణలో కేసు కీలక దశకు చేరుకోనుంది. కోర్టు పని మీద తాను విశాఖకు చేరుకున్న విషయాన్ని మంత్రి నారా లోకేష్ నిన్న తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. 'సాక్షి'పై పరువునష్టం కేసులో రేపు 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం విశాఖ చేరుకున్నాను. విశాఖ విమానాశ్రయానికి వచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులను కలుసుకున్నాను. అనంతరం విశాఖ పార్టీ కార్యాలయానికి చేరుకుని ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించాను. అందరితో కలిసి ఫోటోలు దిగాను.' అని సదరు ఫోటోలను కూడా లోకేష్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## ఫ్రాన్స్ అధ్యక్షుడు తనను ప్రాధేయపడ్డారంటూ ట్రంప్ హేళన

ఒక మందు బిళ్లను ఫ్రాన్స్ 30 డాలర్లకు పెంచిందని ఆయన పేర్కొన్నారు. ఫ్రాన్స్ ఔషధాల ధరలు తక్కువగా ఉండటంతో అమెరికాలో వాటి విక్రయం ఎక్కువగా జరిగేదని, దీనివల్ల అమెరికా కంపెనీలకు నష్టం వాటిల్లేదని తెలుస్తోంది. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ఫ్రాన్స్ ధరలు పెంచడంతో అమెరికాలోని స్థానిక కంపెనీలకు డిమాండ్ పెరిగినట్లు నిపుణులు భావిస్తున్నారు. అయితే, ట్రంప్ వ్యాఖ్యలపై మేక్రాన్ లేదా ఫ్రాన్స్ ప్రభుత్వం ఇంకా స్పందించాల్సి ఉంది.

## ఖమ్మం జిల్లా మంత్రులపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

ఖమ్మంలో నిర్వహించిన సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిగాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మంత్రి కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్పించే పనిలో ఉన్నారని ఆరోపించారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూనివర్సిటీ భూములను టార్గెట్ చేస్తోంది

ఈ ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ఈ ప్రక్రియలో 60 ఏళ్లుగా విలువైన జన్యువనరులు , పరిశోధనలతో ఉన్న ఔషధ, సుగంధ మొక్కల పరిశోధనా కేంద్రానికి చెందిన 60 ఎకరాలు పూర్తిగా నాశనం అయ్యాయని ఆరోపిచారు. ఆ తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (ఎజఖ)కి చెందిన 400 ఎకరాలపై ప్రభుత్వం కన్నేసిందని ఈ క్రమంలో అటవీ భూమి దెబ్బతినడంతో పాటు జీవవైవిధ్యానికి అంతరించిపోతున్న వన్యప్రాణులకు ముప్పు ఏర్పడిందన్నారు.

### కాంగ్రెస్, బీజేపీలది అక్రమ బంధం.. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్

తాజాగా ఇప్పుడు ప్రభుత్వం మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ కి చెందిన 50 ఎకరాల భూమిపై కన్నేసిందని ఇవన్నీ వేర్వేరు ఘటనలు కావని విద్యాసంస్థలపై జరుగుతున్న వ్యవస్థ బద్ధమైన దాడికి ఇవి నిదర్శనాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విశ్వవిద్యాలయాలు, పరిశోధనలు, విద్యార్థుల పట్ల వ్యతిరేకంగా ఉందా? విద్య, ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ కోసం కేటాయించిన భూమిని ఎందుకు వ్యర్థమని భావిస్తున్నారని నిలదీశారు. యూనివర్సిటీ భూముల విషయంలో ప్రభుత్వ చర్యలు సిగ్గుచేటని తెలంగాణ భవిష్యత్తును నిర్మించాల్సిన ప్రభుత్వం జ్ఞానాన్ని నిర్మించకుండా, దాన్ని బుల్డోజర్లతో కూల్చడంలోనే ఆసక్తి చూపుతోందని దుయ్యబట్టారు.

## మోదీని ట్రంప్ కిడ్నాప్ చేస్తారా అన్న కాంగ్రెస్ నేత.. బీజేపీ స్పందన

ట్రంప్ మన ప్రధాని మోదీని కూడా కిడ్నాప్ చేస్తారా అని అడిగారు. అమెరికా తన ప్రయోజనాల కోసం ఏ దేశ నాయకుడినైనా లక్ష్యం చేసుకోవచ్చని, అది మన దేశ స్వాతంత్ర్యానికి ప్రమాదమని చవాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడ్డారు. ఇది ప్రధాని మోదీని కించపరచడమే కాదు, భారత్ ప్రజాస్వామ్యాన్ని, దేశ ప్రతిష్టను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్ ఒక బలమైన రాజ్యమని, వెనిజువెలా వంటి చిన్న దేశంతో పోల్చడం మూర?త్వమని అన్నారు. మరోవైపు, కాంగ్రెస్ వర్గాలు మాత్రం చవాన్ వ్యాఖ్యలను సమర్థిస్తున్నాయి. అమెరికా దూకుడు విధానాన్ని మాత్రమే చవాన్ హెచ్చరిస్తున్నారని, ప్రధానిని ఉద్దేశపూర్వకంగా అనలేదని. ట్రంప్-మోదీ మధ్య మంచి స్నేహం ఉన్నా, ఇలాంటి వ్యాఖ్యలు రెండు దేశాల దౌత్య సంబంధాలకు ఇబ్బంది కలిగించవచ్చని నిపుణులు అంటున్నారు.

## వీధి కుక్కల కేసు విచారణలో సుప్రీం కీలక వ్యాఖ్యలు

వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ వాహనాలకు అడ్డుపడి ప్రమాదాలకు కారణమవుతున్నాయని గుర్తుచేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలో వీధి కుక్కలను షెల్టర్ హోంలకు తరలించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలపై దాఖలైన పిటిషన్ ను ధర్మాసనం ఈ రోజు విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. వీధుల్లో తిరిగే కుక్క కరుస్తుందని భావించినపుడు స్థానికులు అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అధికారులు ఆ శునకాన్ని తీసుకువెళ్లి స్టెరిలైజ్ చేసి వదిలిపెడతారని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. స్టెరిలైజ్ చేశాక మనుషులను కరవకుండా వాటికి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పడం మర్చిపోయినట్టున్నారని వ్యాఖ్యానించింది. మనుషులను కరవడం మాత్రమే కాదు..


## సంక్రాంతి వేళ ప్రయాణికులకు తీపికబురు.. అదనంగా 8 ప్రత్యేక రైళ్లు

సంక్రాంతి పండుగ వేళ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని దక్షణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకున్నది.

సంక్రాంతి పండుగ వేళ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని దక్షణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు 8 అదనపు ప్రత్యేక రైళ్లను నడపాలని డిసైడ్ అయ్యారు. ఈ రైళ్లు హైదరాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్, విజయవాడ మధ్య అందుబాటులో ఉంటాయని రైల్వే శాఖ అధికారులు పేర్కొన్నారు. అందులో ట్రైన్ నెంబర్ 07469 హైదరాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వెళ్లే రైలును మొత్తం నాలుగు ట్రిప్పులు నడుపనున్నారు. జనవరి 9, 10 తేదీల్లో (శుక్ర, శనివారాల్లో) ఉదయం 07:55 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 02.15 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుంది. ఇక ట్రైన్ నెంబర్ 07470 సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు జనవరి 9, 18 తేదీల్లో (శుక్ర, ఆదివారాల్లో)

# భావోద్వేగాలతో ఆటలొద్దు - నదీజలాలపై తెలంగాణ రాజకీయాలు చేయొద్దు

అదనంగా రూ.1000 కోట్లు ఖర్చవుతోంది. కొత్త డయాఫ్రం వాల్ కట్టాలని నిపుణులు సూచించారు. భవిష్యత్తులో వచ్చే విపత్తులు దృష్టిలో ఉంచుకునే కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15 కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తున్నాం. మెయిన్ డ్యామ్‌లోని ఈసీఆర్ఎఫ్-1 పూర్తి చేశాం. ఎస్‌సీఆర్ఎఫ్ గ్యాప్-2 వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ ప్రక్రియ పూర్తి చేస్తున్నాం."- చంద్రబాబు, ముఖ్యమంత్రి హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమ: పట్టిసీమ ఎత్తిపోతలను ఏడాది వ్యవధిలో పూర్తి చేశామని ఈ పట్టిసీమ వల్ల కృష్ణా డెల్టాలో సమయానికి పంటలు వేయగలిగామని సీఎం అన్నారు. శ్రీశైలంలో నీళ్లు పొదుపు చేసి రాయలసీమకు నీరివ్వగలిగామని అలానే రాయలసీమలో గొల్లపల్లి కట్టి కియా మోటార్స్ తెచ్చామని చెప్పారు. పండ్లతోటలు ఎక్కువ పండుతున్న రాష్ట్రంగా మనం మారామని హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తున్నట్లు వెల్లడించారు. గతంలో ప్రతి సోమవారం రోజు పోలవరంపై సమీక్ష చేశనని సీఎం చంద్రబాబు అన్నారు. ఆ పనుల వల్లే అనుకూలంగా హైదరాబాద్?:



రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నానని సీఎం చెప్పారు. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించనని ఆర్డీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చామని వెల్లడించారు. గతంలో హైదరాబాద్‌లో వారానికి ఒకసారి నీరు వచ్చేవి. సాగర్ నుంచి నీళు తెచ్చి హైదరాబాద్‌కు ఇచ్చామని అన్నారు. మేం చేసిన పనుల వల్ల హైదరాబాద్ అన్నింటికీ అనుకూలంగా ఉందని, ప్రస్తుతం దేశంలోనే అత్యంత జీవన అనుకూల నగరంగా హైదరాబాద్ మారిందని స్పష్టం చేశారు. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయని, అలాంటిది పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని చెప్పారు. మిగిలిన నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చని పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలని చంద్రబాబు కోరారు.


# గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుపై పవన్ సమీక్ష

### మొదటి పేజి తరువాయి

అమరావతి : గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) ప్రస్తుతం ప్రపంచాన్నంతటిని భయభ్రాంతులకు గురి చేస్తోంది. దీనివల్ల సముద్ర మట్టాలు పెరిగి తీరప్రాంతంలో ఉన్న గ్రామాలు ప్రమాదంలో పడుతున్నాయి. తుపానుల వేళ అలలు విరుచుకుపడి ఇళ్లు, భూములు, ఆస్తులు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఈ ప్రకృతి విపత్తుల నుంచి రక్షణ కోసం ప్రభుత్వం తీర ప్రాంతాల వెంబడి "గ్రేట్ గ్రీన్ వాలు కార్యక్రమాన్ని చేపట్టింది. 50 శాతం వరకు గ్రీన్‌కవర్ : రాష్ట్రంలో తీర ప్రాంత అడవుల సంరక్షణ, ఆక్రమణల నిరోధానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'గ్రేట్ గ్రీన్‌వాల్, 50 శాతం వరకు గ్రీన్‌కవర్' ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకెళ్లాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ నెలాఖరులోగా మార్గసూచీ సిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. తీరం వెంబడి ఉన్న మొక్కలకు భద్రత కల్పించడంతోపాటు అటవీ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూసే బాధ్యతను తీర ప్రాంత నివాసిత ప్రజలకు అప్పగించాలని నిర్దేశించారు. ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం : సచివాలయంలో మంగళవారం అటవీశాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 50 శాతాన్ని మొత్తం పచ్చదనంతో నింపాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు వ్యక్తిగతంగా నిర్దేశించిన లక్ష్యల్లో ఒకటని పవన్?కల్యాణ్? పేర్కొన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖలతో దీన్ని సాధించే విధంగా కార్యదళాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. తీరప్రాంతాలను పర్యావరణపరంగా మరింత బలంగా మార్చడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. అంతేకాకుండా, రాబోయే తరాలకు సహజ వనరులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడటం కూడా ఈ ప్రాజెక్ట్? ఉద్దేశం అని తెలిపారు. ఈ గ్రీన్ బెల్ట్ ఏర్పాటుతో తీరప్రాంతాలు మరింత సురక్షతంగా మారతాయని పేర్కొన్నారు. తుపాన్అల తో పాటు తీర ప్రాంతాల్లో కోతలు వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి కూడా ప్రజలను, భూభాగాన్ని రక్షంచడంలో ఈ ప్రాజెక్ట్ కీలకంగా ఉంటుందన్నారు. తీరప్రాంత గ్రామాలు ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలకు గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్ ఒక దీర్ఘకాలిక పరిష్కారమన్నారు. ఈ ప్రాజెక్ట్ అమలులో నిపుణుల సలహాలను, శాస్త్రీయ విధానాలను పాటించాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ కేవలం పర్యావరణాన్ని సంరక్షంచడమే కాకుండా, జీవవైవిధ్యాన్ని వృద్ధి చేయడంలోనూ, స్థానిక ప్రజలకు కొత్త ఉపాధి మార్గాలను చూపించడంలోనూ సహాయపడుతుందని తెలిపారు. ఆయన చెప్పిన ముఖ్యాంశాలివి.

**ముఖ్యాంశాలు :**

తీరప్రాంతం మొత్తాన్ని 5 కిలోమీటర్ల వెడల్పున మొత్తం పచ్చదనంతో నింపేయాలి. సరుగుడు, మడ, తాటి మొక్కలు వంటివి నాటాలి. అందులో అటవీశాఖ పరిధిలో ఎంతుంది? సీఆర్‌జడ్ పరిధిలోని భూ విస్తీర్ణమెంత? ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల చేతుల్లో ఉన్న భూమి ఎంత అనేదానిపై మొదట అధ్యయనం చేయాలి. 50% గ్రీన్‌కవర్ పెంచడంలో సంబంధిత శాఖలన్నింటినీ దీనిలో



భాగస్వాములను చేయాలి. మొక్కలు నాటేందుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలి. కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇతర శాఖలను కూడా సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించాలి. మూడు దశల్లో గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలి. మొదటిదశలో కోస్తా ప్రాంతానికి ఆనుకుని ఉండే ప్రాంతం, రెండోదశలో తీరప్రాంతానికి ఆనుకుని ఉండే రహదారులు, కాలువలు, డొంకల వెంబడి ప్రాంతాలు. చివరి దశలో రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ భూముల్లో మొక్కలు పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. "రాష్ట్ర వ్యాప్తంగా నోటిఫై కాని మడ అడవులు 10 వేల ఎకరాల వరకు విస్తీర్ణంలో ఉన్నట్లు శాటిలైట్ ద్వారా గుర్తించాం. వీటిని కూడా నోటిఫై చేసి అటవీ శాఖకు అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నాం. ముందుగా అటవీ శాఖ పరిధిలోలేని ఈ మడ విస్తీర్ణంలో ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలి"

# నాడు ఇందిరమ్మ ధైర్యం- నేడు మోదీ భయం

### మొదటి పేజి తరువాయి



షేర్ చేసి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

**ట్రంప్ ఏమన్నారంటే?**

అసలు ఈ వివాదానికి కారణం మంగళవారం ట్రంప్ చేసిన వ్యాఖ్యలే. హౌస్ జీఓపీ రిట్రీట్‌లో ట్రంప్ మాట్లాడుతూ, భారత్‌పై, మోదీపై సంచలన కామెంట్స్ చేశారు. "భారత్, రష్యా నుంచి ఆయిల్ కొంటోంది. అందుకే మేం వారిపై భారీగా పన్నులు వేశాం. ఆ పన్నుల వల్ల ప్రధాని మోదీ నాపై అంత సంతోషంగా లేరు" అని ట్రంప్ అన్నారు. అంతటితో ఆగకుండా, "మోదీ నన్ను చూడటానికి వచ్చారు. 'సార్, నేను మిమ్మల్ని కలవొచ్చా ప్లీజ్' అని అడిగారు. నేను సరే అన్నాను" అని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఒక దేశ ప్రధానిని ట్రంప్ ఇలా చులకన చేసి మాట్లాడటం ప్రతిపక్షాలకు ఆగ్రహం తెప్పించింది.

**ఇందిరమ్మకు, మోదీకి తేడా ఇదే**

రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ 1971 నాటి పరిస్థితులను గుర్తుచేశారు. గతంలో తాను మాట్లాడిన ఒక వీడియో క్లిప్‌ను ఆయన పోస్ట్ చేశారు. "1971 యుద్ధ సమయంలో అమెరికా మనల్ని తీవ్రంగా బెదిరించింది. ఏకంగా తన 7వ నౌకాదళాన్ని భారత్‌పైకి పంపింది. అయినా అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ అమెరికా ఒత్తిడికి తలొగ్గలేదు. కొంచెం కూడా భయపడలేదు. కానీ ఇప్పుడు పరిస్థితి ఏంటి? ట్రంప్ ఒక్క మాట అనగానే మోదీ వణికిపోయారు. లొంగిపోయారు. ఇందిరమ్మ ధైర్యానికి, ఇప్పటి మోదీ భయానికి ఉన్న తేడా ఇదే" అని రాహుల్ ఆ వీడియోలో పేర్కొన్నారు.

**కౌగిలింతల వల్ల ఏం వచ్చింది?**

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా ప్రధానిపై సెటైర్లు వేశారు. "గతంలో 'నమస్తే ట్రంప్' అన్నారు. అమెరికా వెళ్లి 'హౌడీ మోదీ' అన్నారు. 'డొనాల్డ్ భాయ్' అంటూ బలవంతపు కౌగిలింతలు ఇచ్చారు. ఇన్ని చేసినా చివరకు మిగిలిందేంటి? ఇప్పుడు ట్రంప్ మన ప్రధానిని 'సార్, ప్లీజ్' అని అడిగించుకునే స్థాయికి దిగజార్చారు" అని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకోవడం వల్ల దేశానికి ఒరిగిందేమీ లేదని విమర్శించారు.

**పన్నుల మోత, అపాచీ లేట్**

ట్రంప్ కేవలం మాటలతోనే కాదు, చేతల్లోనూ భారత్‌పై కఠినంగా ఉన్నారు. భారత్, రష్యా ఆయిల్ కొంటున్నందుకు గాను, అమెరికా ఏకంగా 50 శాతం పన్నులు విధించింది. ఇందులో 25 శాతం పన్నులు కేవలం చమురు కొనుగోళ్ల కోసమేనని ట్రంప్ స్పష్టం చేశారు. అలాగే అపాచీ హెలికాప్టర్ల అంశాన్ని కూడా ట్రంప్ ప్రస్తావించారు. "భారత్ 68 అపాచీ హెలికాప్టర్ల కోసం ఐదేళ్లుగా ఎదురుచూస్తోందని నాకు చెప్పారు. ఇప్పుడు మేం దాన్ని మారుస్తున్నాం" అని తెలిపారు. మొత్తానికి అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు భారతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ వార్‌ను రాజేశాయి. ప్రధాని గౌరవాన్ని ట్రంప్ తగ్గించారంటూ కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది.

# నెతన్యాహుకు ప్రధాని మోదీ ఫోన్- ఉగ్రవాదంపై పోరు, ప్రాంతీయ పరిస్థితులపై చర్చలు

### మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో నెతన్యాహు, ఇజ్రాయెల్ దేశ ప్రజలకు ప్రధాని మోదీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ఇద్దరు నాయకులు కూడా తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. "నా స్నేహితుడు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్ లో మాట్లాడాను. ఆయనకు, ఇజ్రాయెల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషంగా ఉంది. రాబోయే కాలంలో భారత్-ఇజ్రాయెల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం గురించి మేము చర్చించాం. ప్రాంతీయ పరిస్థితులపై పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నాం. ఉగ్రవాదాన్ని మరింత దృఢ సంకల్పంతో ఎదుర్కోవాలనే మా ఉమ్మడి సంకల్పాన్ని పునరుద్ఘాటించాం." అని మోదీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

**ఇరుదేశాల మధ్య బలమైన సంబంధాలు**

భారత్- ఇజ్రాయెల్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఇటీవలి కాలంలో మరింత బలోపేతమయ్యాయి. గాజాపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చేపట్టిన చర్యలకు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమైన వేళ ఢిల్లీ నెతన్యాహు, ఆయన ప్రభుత్వానికి మద్దతుగా నిలిచింది. అలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ గతేడాది నవంబర్ లో ఇజ్రాయెల్‌లో పర్యటించారు. అక్కడ ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్చలు జరిపారు.

ఇజ్రాయెల్ జైశంకర్ పర్యటన

గతేడాది డిసెంబర్ 17న భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇజ్రాయెల్ లో పర్యటించారు. జెరూసలేంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును కలిశారు. ఈ క్రమంలో సాంకేతికత, ఆర్థిక వ్యవస్థ, నైపుణ్యాలు, ప్రతిభ, కనెక్టివిటీ, భద్రత సహా అనేక రంగాల్లో భారత్, ఇజ్రాయెల్ మధ్య సహకారాన్ని పెంచుకోవడం గురించి చర్చించారు. ఆ తర్వాత ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ ను కూడా జైశంకర్ కలిశారు. అక్కడ ఇరువురు భారత్-ఇజ్రాయెల్ వ్యూహాత్మక భాగస్వామ్యం, దాని నిరంతర పురోగతిని సమీక్షించారు.

**మోదీకి నెతన్యాహు ఫోన్ కాల్**

అలాగే గతేడాది డిసెంబర్ 10న ప్రధాని మోదీకి నెతన్యాహు నుంచి ఫోన్ కాల్ వచ్చింది. అమెరికా రూపొందించిన గాజా కాల్పుల విరమణ ప్రణాళిక సహా ద్వైపాక్షిక సహకారం, ప్రాంతీయ పరిణామాలను సమీక్షించడానికి ప్రధాని మోదీకి నెతన్యాహు ఫోన్ చేశారు. ఈ క్రమంలో మోదీ, నెతన్యాహు ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం స్థిరంగా ముందుకు సాగడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పరస్పర ప్రయోజనం కోసం కీలక రంగాల్లో సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని నిర్ణయించారు. అలాగే మోదీ, నెతన్యాహు పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఇండియా-ఇజ్రాయెల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే మార్గాల గురించి చర్చించారు. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు గురించి మాట్లాడుకున్నారు.

మోదీ, నెతన్యాహు మధ్య స్నేహబంధం

ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య యుద్ధం ముగింపునకు శాంతి ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఆ సమయంలో హమాస్‌తో ఒప్పందానికి సంబంధించి చర్చించేందుకు ఇజ్రాయెల్ భద్రతా క్యాబినెట్ భేటీ జరుగుతోంది. ఈ మీటింగ్ కు నెతన్యాహు సహా పలు కీలక అధికారులు హాజరయ్యారు. అంతలోనే భారత ప్రధాని మోదీ నుంచి నెతన్యాహుకు ఫోన్ కాల్ వచ్చింది. నెతన్యాహు వెంటనే సమావేశాన్ని తాత్కాలికంగా ఆపి మరీ మోదీతో కాసేపు సంభాషించారు. అంతలా మోదీ- నెతన్యాహు మధ్య మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.

బెంజమిన్ నెతన్యాహు భారత పర్యటన వాయిదా!

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గతేడాది చివర్లో భారత్ పర్యటనకు రావాల్సి ఉంది. అయితే పలు కారణాల వల్ల ఆయన ఆ టూర్ ను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. చివరిసారిగా 2018లో నెతన్యాహు ఇండియాకు వచ్చారు. 2025లో మరోసారి పర్యటించాలనుకున్నారు. కాగా అది పలుమార్లు వాయిదా పడింది. ఈ ఏడాది ఆయన భారత్ లో పర్యటించనున్నట్లు సమాచారం. 2017లో భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్ లో పర్యటించారు. ఆ తర్వాత నెతన్యాహు భారత్‌లో పర్యటించారు. మోదీ- నెతన్యాహుల మధ్య మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.

# గ్రూప్-2 తీర్పు చరిత్రాత్మకం..

ఎన్నో రోజులుగా తీర్పు కోసం ఎదురుచూస్తున్న గ్రూప్ఉ2 అభ్యర్థుల ఉత్కంఠకు గత మంగళవారం నాడు తెరపడింది. గ్రూప్ఉ2 నోటిఫికేషన్‌లో రిజర్వేషన్ అంశాల్లో తప్పులు ఉన్నాయంటూ, నోటిఫికేషన్ రద్దు కోరుతూ దాఖలైన అన్ని వ్యాజ్యాలను కొట్టివేస్తూ జస్టిస్ న్యాపతి విజయ్ గారి ధర్మాసనం ఇచ్చిన తీర్పు అభ్యర్థులకు శుభపరిణామం. ఈ తీర్పు, తమకు సంబంధం లేకపోయినా అనవసరంగా కేసులు వేస్తూ నియామక ప్రక్రియకు అడ్డుకట్ట వేయాలని ప్రయత్నించే వారికి చెంపపెట్టు లాంటిదిగా మారింది. 2023 డిసెంబర్‌లో జారీ చేసిన గ్రూప్ఉ2 నోటిఫికేషన్ మొదటి నుంచీ అనేక అడ్డంకులను ఎదుర్కొంది. 2024 ఫిబ్రవరి 25న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు దాదాపు 4.70 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే ప్రిలిమ్స్‌కు ముందే నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని ఒక వ్యాజ్యం దాఖలవడం గమనార్హం. ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రం కఠినంగా ఉందని అభ్యర్థులు వినతిపత్రాలు ఇవ్వడంతో, ఎపిపియస్సి 1100 నిష్పత్తిలో మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేసింది. దీని ఫలితంగా 150 మార్కుల్లో కేవలం 18 మార్కులు వచ్చిన అభ్యర్థులు కూడా మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఇది ఎపిపియస్సి చేసిన పెద్ద విధానపరమైన పొరపాటుగా భావించవచ్చు. తరువాత ప్రభుత్వం మారడం, అప్పటి చైర్మన్ గౌతమ్ సవాంగ్ రాజీనామా చేయడం వల్ల ఏర్పడిన ఖాళీ కారణంగా నియామక ప్రక్రియ పూర్తిగా స్తంభించింది. మెయిన్స్ పరీక్ష తేదీలు రెండుసార్లు మారడం, ఫిబ్రవరిలో జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి గారు పరీక్ష వాయిదాకు నిరాకరిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ దశలో "నోటిఫికేషన్‌లో తప్పులు ఉన్నాయి, ఇది నిలబడదు" అంటూ సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చెందిన పుకార్ల వల్ల అభ్యర్థులు తీవ్రంగా అయోమయానికి గురై, మెయిన్స్ పరీక్షకు ముందు రోడ్డెక్కాల్సి వచ్చింది. విచారణ జరిపిన న్యాయమూర్తి నోటిఫికేషన్‌పై ఎక్కడా అభ్యంతరం వ్యక్తం చేయలేదు. కానీ అనామకుల ప్రసంగాలు, పోస్టులు నమ్మి తప్పుదోవ పట్టడం అత్యంత విచారకరం.

అటు మౌనం.. ఇటు దూకుడు.. రెండూ ప్రమాదమే!

కేసులతో అడ్డుకునే ప్రయత్నాలు

గ్రూప్ఉ2 నోటిఫికేషన్‌పై మొత్తం 11 కేసులు నమోదయ్యాయి. వాటిలో తొమ్మిది కేసులు మెయిన్స్ పరీక్ష పూర్తయిన తరువాత, నోటిఫికేషన్ రద్దు కోరుతూ దాఖలయ్యాయి. 2023 డిసెంబర్‌లో జారీ చేసిన నోటిఫికేషన్‌లో తప్పులున్నాయంటూ, పరీక్షలన్నీ పూర్తయ్యాక 2025 మార్చిలో కేసులు వేయడం హాస్యాస్పదమే. తప్పులు ఉంటే సరిదిద్దాలని కోరాలి. కానీ ఉన్నపళంగా నోటిఫికేషన్‌ను రద్దు చేయమని ప్రతి పిటిషన్‌లో అడగడం ఎంతవరకు సమంజసం? దీనిపై ఇప్పటికైనా సంబంధిత పిటిషనర్లు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. "ఎన్ని కేసులు వేస్తే అంత లాభం" అనే భావన ఈ సందర్భంలో పూర్తిగా బూమరాంగ్ అయింది.

# సంపాదకీయం

## గ్రీన్‌లాండ్‌పై సైనిక చర్యకూ వెనుకాడబోం

గ్రీన్‌లాండ్‌ను పొందే విషయంలో వెనక్కి తగ్గని అమెరికా - ఐరోపా దేశాలు వ్యతిరేకించినా ఆ ద్వీపం తమకు కావాలంటున్న యూఎస్ - అవసరమైతే సైనిక చర్య చేపడుతామని స్పష్టం డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్‌లాండ్ దక్కించుకోవడానికి అమెరికా అన్ని రకాల మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలో బుధవారం వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. అమెరికా జాతీయ భద్రతా ప్రయోజనాల దృష్ట్యా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం తమకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనకాడబోమని ఆమె స్పష్టం చేశారు. గ్రీన్‌లాండ్‌అబశ్రీశ్రీ అంశం అమెరికా భద్రత విషయంలో చాలా కీలకమని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావిస్తున్నారని చెప్పారు. ఆర్కటిక్ ప్రాంతంలో రష్యా, చైనా వంటి ప్రత్యర్థులను నిరోధించడానికి ఇది అత్యంత కీలకమన్నారు. కమాండర్ ఇన్ చీఫ్‌గా అధ్యక్షుడికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాల్లో సైనిక చర్య కూడా కూడా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఆర్కటిక్ ప్రాంతంలో రష్యా, చైనా తమ సైనిక, వాణిజ్య ఉనికిని వేగంగా పెంచుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో గ్రీన్‌లాండ్ వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ప్రాంతంగా మారిందని అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు వ్యాఖ్యానించారు. ఆర్కటిక్‌లో భద్రతను బలోపేతం చేయడానికి గ్రీన్‌లాండ్‌పై నియంత్రణ అవసరమని అమెరికా భావిస్తోంది. "గ్రీన్‌లాండ్‌ను దక్కించుకోవడం అమెరికా జాతీయ భద్రతకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ప్రెసిడెంట్ ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఆర్కిటిక్ ప్రాంతంలో శత్రువులను నిరోధించడానికి ఇది ఎంతో కీలకం. ఈ విదేశీ విధాన లక్ష్యన్ని చేరుకోవడానికి అధ్యక్షుడు, ఆయన బృందం చర్చిస్తున్నారు. ఈ క్రమంలో, కమాండర్ ఇన్ చీఫ్ (అధ్యక్షుడు) అధికార పరిధిలో అమెరికా సైనిక బలగాలను ఉపయోగించే ఆప్షన్ ఆయనకు ఉంది" గ్రీన్‌లాండ్ స్వాధీనం చేసుకుంటామని అమెరికా పదే పదే చేస్తున్న వ్యాఖ్యలపై యూరోపియన్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం యూరోప్ దేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఆర్కటిక్ ప్రాంత భద్రతను ఒక దేశం నిర్ణయించలేదని, నాటో మిత్రదేశాల సహకారంతో, ఐక్యరాజ్యసమితి ఛార్టర్ సూత్రాలకు అనుగుణంగా సమిష్టిగా పరిష్కరించాల్సిందేనని స్పష్టం చేశారు. అంతేకాకుండా, గ్రీన్‌లాండ్ అనేది అక్కడి ప్రజలదని తేల్చి చెప్పారు. 'గ్రీన్‌లాండ్ అక్కడి ప్రజలది. డెన్మార్క్, గ్రీన్లాండ్‌కు సంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకునే హక్కు వారికే మాత్రమే ఉంది" - యురోపియన్ నేతలు వెనిజువెలా ప్రెసిడెంట్ నికోలాస్ మదురోను అరెస్టు చేసిన తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్‌లాండ్ స్వాధీనంపై వ్యాఖ్యలు చేయడం అంతర్జాతీయంగా చర్చకు దారితీసింది. అంతకుముందు కూడా ట్రంప్ పలు సందర్భాల్లో గ్రీన్‌లాండ్ అమెరికాకు కావాలని బహిరంగంగానే ప్రకటించారు. ఇటీవల కూడా ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో మీడియాతో మాట్లాడిన ట్రంప్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'మాకు గ్రీన్‌లాండ్ అవసరం. ప్రస్తుతం అది అత్యంత వ్యూహాత్మక ప్రాంతం. అక్కడ రష్యా, చైనా నౌకలు విస్తృతంగా ఉన్నాయి. జాతీయ భద్రత కోణంలో గ్రీన్‌లాండ్ చాలా ముఖ్యం. డెన్మార్క్ ఒంటరిగా దీనిని నిర్వహించలేరు' అని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో యూరప్ దేశాలు కూడా తనకు మద్దతు ఇస్తున్నాయని ట్రంప్ పేర్కొనడం గమనార్హం. ట్రంప్ కామెంట్స్ తర్వాత యూరోపియన్ నేతలు స్పందించారు. ట్రంప్ మాటలకు బిన్నంగా ప్రకటన విడుదల చేశారు. ఆర్కటిక్ ప్రాంతం సైనిక, ఆర్థిక, వ్యూహాత్మకంగా ప్రాధాన్యత పెరిగిన నేపథ్యంలో గ్రీన్‌లాండ్‌పై అమెరికా వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఒకవైపు అమెరికా 'సైనిక చర్య' అని హెచ్చరిస్తుండగా, మరోవైపు ఐరోపా దేశాలు 'అంతర్జాతీయ చట్టాలను' ప్రస్తావిస్తున్నాయి. ఈ వివాదం అమెరికా-ఐరోపా మధ్య ఉన్న మిత్ర బంధాన్ని బలహీనపరుస్తుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# సంక్షమం... అభివృద్ధి... జోడెద్దులైతేనే పురోగతి!



ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్- సమీప భవిష్యత్తులోనే మూడో స్థానాన్ని అందుకోనుంది. ప్రస్తుతం మన దేశం అధిక వృద్ధి, అల్ప ద్రవ్యోల్బణంతో కూడిన అనుకూల పరిస్థితుల గుండా పయనిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక పెట్టుబడి వ్యయం చేస్తున్నందున ఈ బంగారు కాలం కొనసాగుతుంది. కాబట్టి, ఇండియా తన ఆర్థిక ప్రస్థానాన్ని సింహావలోకనం చేసుకుని 'వికసిత్ భారత్' సాధనకు ఉన్న అవకాశాలను పరిశీలించడానికి ఇదే సరైన సమయం క్రీ.శ. 1700లో ప్రపంచ జీడీపీలో 25శాతం వాటాతో భారత్ అగ్రస్థానంలో నిలవగా, 22.5శాతంతో చైనా రెండో స్థానంలో ఉండేది. అప్పట్లో బ్రిటన్, అమెరికా, జపాన్, జర్మనీల వాటా అయిదు శాతం లోపే. స్వతంత్ర భారతం సామ్యవాద సిద్ధాంతాలకు పెద్దపీట వేసి భారీ పరిశ్రమలకు అగ్ర ప్రాధాన్యమిచ్చింది. కార్మికుల అవసరం ఎక్కువగా ఉండే చిన్న పరిశ్రమలను నిర్లక్ష్యం చేసింది. విద్యావైద్యాల పట్ల అదే వైఖరిని ప్రదర్శించింది. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత మూడున్నర దశాబ్దాల వరకు ఇండియా జీడీపీ కేవలం 3.5శాతం వృద్ధి రేటునే నమోదు చేసింది. 1970దశకంలో తూర్పు ఆసియా, ఆగ్నేయాసియా దేశాలు ఆర్థిక సరళీకరణ విధానాలను చేపట్టి ముందుకు దూసుకుపోయాయి. భారత్ మాత్రం చాలా ఆలస్యంగా 1991లో అటువంటి విధానాలను చేపట్టింది. ఇక అక్కడి నుంచి భారత్ వృద్ధిరేటు 6-6.5శాతానికి పెరిగింది. 2008నాటి ఆర్థిక సంక్షభంలోనూ, ఇటీవలి కొవిడ్ సంక్షభంలోనూ భారత్ తన వృద్ధిరేటును నిలబెట్టుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జీడీపీ 7.3 నుంచి 7.5శాతం వరకు ఉండవచ్చు. ద్రవ్యోల్బణం రెండు శాతానికి పడిపోవచ్చు. కృత్రిమ మేధలో భారీ పెట్టుబడుల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా అధిక వృద్ధిని అందుకోనుంది. ఏఐ మూలంగా ప్రపంచ సరకు వాణిజ్యం 0.9శాతం నుంచి 2.4శాతం వరకు వృద్ధిని సాధించనుంది. మన దేశంలోనూ ఆదాయపన్ను, జీఎస్టీ రేట్లలో సంస్కరణల వల్ల వస్తుసేవల వినియోగం పెరగనుంది. రిజర్వు బ్యాంకు వడ్డీరేట్లను తగ్గించి, అనేక విధానపరమైన మార్పులు చేపట్టడమూ జీడీపీ బలోపేతానికి ఊతమిస్తుంది.

ప్రైవేటు పెట్టుబడులూ ముఖ్యమే...

అమెరికా అధిక వాణిజ్య సుంకాలను విధించడంతో భారత్ తన వాణిజ్యాన్ని వైవిధ్యీకరించింది. ఇతర దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడాన్ని ముమ్మరం చేసింది. రకరకాల సరకులు, సేవలను వేర్వేరు దేశాలకు పెద్దయెత్తున ఎగుమతి చేస్తోంది. అందుకే వాణిజ్య లోటు అదుపులో ఉంది. 2026-27లో భారత్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐలు), భారతీయ స్టాక్ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత పెట్టుబడులు(ఎఫ్ఐఐ) పెరగనున్నాయి. ఫలితంగా రూపాయి విలువ స్థిరపడుతుంది. ఇలా అధిక పెట్టుబడులు, అధిక వినియోగం వల్ల 2027లో జీడీపీ వృద్ధిరేటు 6.5శాతం నుంచి 7శాతం వరకు ఉంటుందని అంచనా. ద్రవ్యోల్బణం 4 నుంచి 4.5 శాతంగానే ఉండవచ్చు. 2047నాటికి దేశాన్ని సుసంపన్నంగా నిలపాలని ప్రభుత్వం ఆశిస్తోంది. ఆ 'వికసిత్ భారత్' స్వప్నం సాకారమవ్వాలంటే జీడీపీ వృద్ధిరేటు 7-8 శాతాన్ని అందుకోవాలి. ప్రస్తుతం 30-31 శాతంగా ఉన్న పెట్టుబడుల రేటు 34-35 శాతానికి పెరగాలి. పొదుపు, మదుపును ఇతోధికం చేసుకోవాలి. దేశంలో స్థూల పెట్టుబడులు పెరగడానికి ప్రైవేటురంగ మదుపూ ముఖ్యమే. ప్రస్తుతం అనేక ప్రైవేటు కంపెనీలు రుణ భారం వదిలించుకుని, చేతిలోని నగదును బాగా పెంచుకున్నాయి. కాబట్టి, వాటి పెట్టుబడులు పెరిగే అవకాశముంది. నిరుడు ఏప్రిల్-డిసెంబరు కాలంలో ప్రైవేటు రంగం చేసిన పెట్టుబడి ప్రతిపాదనలు గడచిన దశాబ్దంలోనే అత్యధికంగా రూ.26.6లక్షల కోట్లకు చేరుకున్నాయని 'సీఎంఐఈ' వెల్లడించింది. అందులో 25శాతం వాటాను ఆంధ్రప్రదేశ్ దక్కించుకుంది. ఆ తదుపరి స్థానాల్లో ఒడిశా(13.1శాతం), మహారాష్ట్ర(12.8), తెలంగాణ(10శాతం) నిలిచాయి. కేంద్ర ప్రభుత్వం ఆదాయపన్ను, జీఎస్టీ సంస్కరణలతోపాటు కార్మిక కోడ్‌లను, నాణ్యతా ప్రమాణాలను తీసుకొచ్చింది. బీమా రంగంలో నూరు శాతం ఎఫ్‌డీఐలనూ, అణుశక్తి రంగంలో ప్రైవేటు పెట్టుబడులనూ అనుమతించింది. వ్యాపార సౌలభ్యాన్ని పెంచింది. సెబీలోనూ సంస్కరణలు తీసుకొచ్చింది. ఇవన్నీ ప్రైవేటు పెట్టుబడులు పెరగడానికి ఊతమిచ్చేవే. అందుకే భారత్‌లో గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.

రాష్ట్రాలపై సమ బాధ్యత...

కేంద్ర ప్రభుత్వం పరిశోధన, అభివృద్ధి, నవీకరణలను ప్రోత్సహించడానికి లక్ష రూపాయల నిధిని ఏర్పాటుచేసింది. దీనివల్ల కృత్రిమ మేధ(ఏఐ), బయోటెక్, డీప్‌టెక్ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులకు ఊతం లభిస్తుంది. నగరాలూ పట్టణాల్లో రహదారులు ఫ్లైఓవర్లు వంటి మౌలిక వసతుల నిర్మాణం జీడీపీ వృద్ధికి ఊతమిస్తుంది. మహిళా భాగస్వామ్యమూ దేశార్థికానికి తోడవుతుంది. మేకిన్ ఇండియా, పీఎల్ఐ పథకాలు దేశార్థికంలో సేద్యరంగం వాటాను తగ్గించి, పరిశ్రమల వాటా పెరగడానికి తోడ్పడతాయి. ప్రస్తుతం జీడీపీలో 17శాతంగా ఉన్న పారిశ్రామిక రంగం వాటాను 25శాతానికి పెంచడానికి ఆత్మనిర్భర్, స్వదేశీ విధానాలు ప్రాధాన్యమిస్తున్నాయి. ఈ క్రమంలో 2045 నాటికి ప్రపంచ జీడీపీలో భారత్ వాటా 25శాతానికి చేరుతుందన్న అంచనాలు వినవస్తున్నాయి. చాలా రాష్ట్రాలు కూడా తమ జీడీపీనీ, ప్రజల తలసరి ఆదాయాలనూ పెంచడానికి కంకణం కట్టుకోవడం శుభ పరిణామం. అయితే, కొన్ని రాష్ట్రాలు ఉచితాలకు పెద్దపీట వేసి... విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన వంటి రంగాలను అలక్ష్యం చేస్తున్నాయి. సంక్షమానికీ, అభివృద్ధికీ సమ ప్రాధాన్యమివ్వాలని ఈ రాష్ట్రాలు గుర్తించాలి. జీడీపీ పెంపునకు కేంద్రం చేపట్టిన విధానాలు ఫలించాలంటే, రాష్ట్రాలు సైతం సమ బాధ్యత తీసుకోవాలి.

# భారత క్రీడా రంగానికి 'క్రికెట్ గ్రహణం



భారత క్రీడా రంగానికి 'క్రికెట్ గ్రహణం పట్టుకున్నది. ఈ ఒక్క ఆటకు ఉన్న క్రేజ్.. దేశంలో ఇతర క్రీడల అస్తిత్వాన్నే ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. పత్రికలు, న్యూస్ టీవీ చానల్స్, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ చానల్స్.. సోషల్ మీడియా.. దశాబ్దాల కాలంగా ఏ వేదిక చూసినా.. క్రికెట్ జపమే తప్పా.. ఇతర ఆటలకు కనీస స్థానం దక్కడం లేదు. కార్పొరేట్ మార్కెటింగ్ మాయాజాలం వల్ల భారతదేశ 140 కోట్ల జనాభాలో అధిక శాతం ఉన్న యూత్ లో క్రికెట్ కే క్రేజ్ ఎక్కువగా ఉంటున్నది. బ్యాడ్మింటన్, టెన్నిస్, చెస్, ఫుట్ బాల్ వంటి క్రీడలకు ఇప్పుడిప్పుడే దేశంలో కాస్త ఆదరణ దక్కుతున్నా.. ప్రపంచవ్యాప్తంగా ఆ ఆటలకు ఉన్న ఆదరణతో పోల్చుకుంటే చాలా తక్కువ. ఈ స్థితి నుంచి బయట పడాలంటే ఇంకో అర శతాబ్దం పట్టేలా ఉన్నది.

హక్కుల అణచివేతపై.. ప్రశ్నిస్తున్న గొంతులు - రాఘవ

### డజను దేశాలకే ఐసీసీ పూర్తిస్థాయి సభ్యత్వం

దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక భారత్ లో హాకీ, ఫుట్ బాల్ కు కూడా కాస్త ఆదరణ ఉండేది. అయితే 1983లో కపిల్ దేవ్ సారథ్యంలోని భారత జట్టు వరల్డ్ కప్ గెలిచాక.. ఇక్కడ క్రీడారంగం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. క్రికెట్ కు ఫుల్ క్రేజ్ ఏర్పడి క్రికెటర్లు 'దేవుళ్లు'గా మారిపోయారు. మార్కెటింగ్ మాయాజాలంలోని వెలుగు జిలుగుల వెనక.. ఇతర క్రీడలు చీకట్లో ఉండిపోయాయి. అసలు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఆడే దేశాల సంఖ్య చాలా తక్కువ. ప్రపంచవ్యాప్తంగా 200కు పైగా దేశాలు ఉంటే.. ఐసీసీలో పూర్తిస్థాయి సభ్యత్వం కలిగినవి డజను దేశాలు మాత్రమే. అంటే ఇతర దేశాల్లో క్రికెట్ కు ఏ మేరకు ఆదరణ ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.

### గ్రూప్-2 తీర్పు చరిత్రాత్మకం..

### ఇతర క్రీడలకు ప్రోత్సాహం కరువు..

క్రికెట్ మోజులో ఇతర క్రీడలకు లభించాల్సినంత ప్రోత్సాహం లభించడం లేదు. ఫుట్ బాల్ అసోసియేషన్ అయిన ఫిఫాలో 211 దేశాలకు సభ్యత్వముండగా.. అందులో భారత ర్యాంక్ 142. ఇప్పటికీ ప్రపంచకప్ నకు అర్హత సాధించలేకపోతున్నది. మరోవైపు ప్రతి నాలుగేళ్లకోసారి వచ్చే ఒలింపిక్స్ లో చైనా, అమెరికాలు పతకాల పంట పండిస్తే.. ఒకటీ, రెండు మెడల్స్ తోనే ఇండియా సరిపెట్టుకోవాల్సి వస్తున్నది. ఏ క్రీడాకారుడైనా వ్యక్తిగత కృషితో పతకం తెస్తే.. దేశమంతా పండుగ చేసుకోవాల్సిన పరిస్థితి ఉన్నది. టెన్నిస్, షటిల్, బ్యాడ్మింటన్ వంటి ఆటల్లో సైనా నెహ్వాల్, పీవీ సింధు, సానియా మిర్జా, పుల్లెల గోపీ చంద్ వంటి వారు అంతర్జాతీయ స్థాయిలో మెరిసినా.. అవి వ్యక్తిగత విజయాలే తప్పా.. వ్యవస్థాగత విజయాలు కావనేది అందరికీ తెలిసిందే. క్రికెట్ ఉన్న మీడియా కవరేజీలో కనీసం పది శాతం కూడా ఇతర క్రీడలకు దక్కడం లేదు. ఈక్రికెట్ మేనియాలో జాతీయ క్రీడగా చెప్పుకుంటూ.. ఎన్నో స్వర్ణ పతకాలు సాధించిన హాకీ సైతం ప్రస్తుతం ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి నెలకొన్నది.

### అటు మౌనం.. ఇటు దూకుడు.. రెండూ ప్రమాదమే!

### కార్పొరేట్ స్పాన్సర్... ప్రధాన కారణం

భారతదేశంలో ఇతర క్రీడల వెనకబాటుకు ప్రధాన కారణం కార్పొరేట్ స్పాన్సర్స్ షిప్స్ అనేది విశ్లేషకుల అభిప్రాయం. క్రికెట్ మ్యాచ్ జరుగుతుంటే టీవీల్లో వచ్చే రేటింగ్స్, యాడ్స్ ద్వారా వచ్చే పబ్లిసిటీ కార్పొరేట్ సంస్థలను ఆకర్షిస్తుంది. దీంతో కంపెనీలు తమ ప్రధాన ప్రచార వనరుగా క్రికెట్, క్రికెటర్లనే ఎంచుకుంటున్నాయి. దీంతో ఇతర క్రీడలకు నిధుల కొరత ఏర్పడుతున్నది. ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్ వంటి క్రీడల్లో గ్రామీణ క్రీడాకారులకు అపారమైన ప్రతిభ ఉన్నా.. సరైన శిక్షణ, పౌష్టికాహారం లేక.. వారు అంతర్జాతీయస్థాయికి ఎదగలేక మరుగునపడిపోతున్నారు.

### ఆరావళి పర్వత శ్రేణులు.. మన అంతరాత్మకు పరీక్ష

### కచ్చితంగా మారాల్సిందే..

క్రికెట్ ను ఆదరించడం తప్పు కాదు. అయితే క్రికెట్ మాత్రమే ఆట అనుకోవడం తప్పిదమే అవుతుంది. భారత్ నిజంగా క్రీడా శక్తిగా మారాలంటే విధానపరమైన మార్పులు అవసరం. పాఠశాల స్థాయి నుంచే అన్ని క్రీడలకు సమ ప్రాధాన్యమివ్వాలి. స్థానికస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలి. క్రీడాకారులకు ఆర్థిక భద్రత కల్పించాలి. మీడియా సైతం బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి. ఇవన్నీ కలిస్తేనే భారత క్రీడా రంగంలో మార్పు వస్తుంది. క్రికెట్ తోపాటు హాకీ, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, ఇతర క్రీడలు కూడా తమ స్థానాన్ని సంపాదించుకోగలుగుతాయి. అప్పుడే భారత్ క్రికెట్ కింగ్ గా మాత్రమే కాకుండా నిజమైన క్రీడాదేశంగా ఎదుగుతుంది.

# హక్కుల అణచివేతపై.. ప్రశ్నిస్తున్న గొంతులు - రాఘవ

రాజ్యాంగం కల్పించిన కనీస ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ప్రశ్నించిన వారిని నిరంకుశ చట్టాల కింద అరెస్టు చేస్తున్నారు. ప్రజలహక్కుల కోసం పోరాడే వారిని జైళ్లలో నిర్బంధిస్తున్నారు.

హక్కుల అణచివేతపై.. ప్రశ్నిస్తున్న గొంతులు - రాఘవ




రాజ్యాంగం కల్పించిన కనీస ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ప్రశ్నించిన వారిని నిరంకుశ చట్టాల కింద అరెస్టు చేస్తున్నారు. ప్రజలహక్కుల కోసం పోరాడే వారిని జైళ్లలో నిర్బంధిస్తున్నారు. ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ఈ దేశాన్ని లౌకిక, ప్రజాతంత్ర రాజ్యంగా నిర్మించి, పరిరక్షించుకోవాలంటే, ప్రజాతంత్ర వాదులంతా పౌర, ప్రజాస్వామిక హక్కుల అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్త వలసిన సమయం ఆసన్నమైంది. ఎన్నికల సంఘాన్ని కేంద్రప్రభుత్వం తన గుప్పెట్లో పెట్టుకుని, 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ణ(ఎస్ ఐ ఆర్) పేరుతో తమకు ఇష్టం లేని వారి ఓటు హక్కును తొలగించేస్తోంది. 'మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం' పేరులో గాంధీజీ పేరును తొలగించేశారు. జాతిపితని చంపిన గాడ్సేను దేశభక్తుడిగా కేంద్రంలోని పాలకపార్టీ సోదర సంస్థ భజరంగ్ నేతలు కొనియాడుతున్నారు. దేశంలో రాజ్యాంగాన్ని అనుసరించి కాకుండా, ఆర్ ఎస్ ఎష్ ఆలోచనకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారు.

### వేలాదిగా విచారణకు నోచుకోకుండా..

వివిధ రాష్ట్రాల్లో అనేక మంది ఖైదీలు విచారణకు నోచుకోకుండా, కనీసం బెయిల్ దొరక్కుండా, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్నారు. పార్కిన్ సన్ తో బాధపడుతూ, స్ట్రా గ్లాసుక్కూ డా నోచుకోని స్టాన్ స్వామి జైల్లోనే మరణించాడు. బీమా కోరే గాన్ కేసులో అరెస్టయిన ప్రజాన్యాయవాది సురేంద్ర గాడ్లింగ్ పోలీసు కస్టడీలో ఉండగానే గుండెపోటుకు గురయినా, బెయిల్ ఇవ్వకుండా ఏడేళ్ళకు పైగా జైల్లోనే నిర్బంధించారు. తొంభైశాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబాను అయిదు సంవత్సరాలకు పైగా జైల్లో నిర్బంధించారు. నిర్దోషిగా విడుదలైనప్పటికీ, జైల్లో పెట్టిన బాధల వల్ల ఆరు నెలలకే ఆయన మృతి చెందారు. జేఎన్ యూ విద్యార్థి నాయకుడు ఉమర్ ఖలీద్ కూడా అయిదు సంవత్సరాలుగా బెయిల్ దొరకకుండా జైల్లోనే ఉన్నాడు. ప్రభుత్వ వాదనలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్న అనేక మంది ఖైదీలకు బెయిల్ ఇవ్వడానికి న్యాయస్థానాలు నిరాకరిస్తున్నాయి.

అటు మౌనం.. ఇటు దూకుడు.. రెండూ ప్రమాదమే!

### కార్టూన్‌లు వేస్తే అరెస్టు

ఉత్తర్ ప్రదేశ్ లోని ఉన్నవ్ గ్రామంలో పదిహేడేళ్ల బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసిన బీజేపీ ఎమ్మెల్యే కులదీప్ సింగ్ సెగార్ కు ట్రయల్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఇతనికి మాత్రం ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయ వ్యవస్థ పరువు నిలబెట్టు కోవడానికి సుప్రీం కోర్టు అతని బెయిల్ ను రద్దు చేసింది. ప్రధాన మంత్రిపైన వ్యంగ్య చిత్రం వేసిన ఒక కార్టూనిస్టును కూడా అరెస్టు చేసి, బెయిల్ ఇవ్వకుండా జైల్లో పెట్టారు. న్యాయస్థానాలు ఎంత స్వతంత్రంగా వ్యవహరిస్తున్నాయో వీటిని బట్టి అర్థమవుతోంది. అడవుల నుంచి ఆదివాసీలను తరిమేస్తున్న కేంద్ర ప్రభుత్వం, దేశంలోని అడవులు, కొండలు, గనులు వంటి సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పగించేస్తోంది. మైనింగ్ జరుపుతున్న కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ఆదివాసీలపై పోలీసు బలగాలతో విరుచుకుపడుతోంది. ఈ దుర్మార్గాన్ని వ్యతిరేకిస్తున్న మావోయిస్టుల తలలకు వెలకడుతూ, 'కగార్ణ పేరుతో వారిని చంపేస్తోంది. మావోయిస్టులతో చర్చలు జరపండని పౌర, ప్రజాస్వామిక వాదులు చేసిన విజ్ఞప్తులను పెడచెవిన పెడుతోంది. ఇప్పటికే వందలాది మందిని చంపేసిన కేంద్ర ప్రభుత్వం, జనవరి చివరి కల్లా మావోయిస్టులను తుడిచివేస్తామని డెడ్ లైన్ కూడా పెట్టింది.

ఆరావళి పర్వత శ్రేణులు.. మన అంతరాత్మకు పరీక్ష

### ప్రభుత్వాలే రియల్ ఎస్టేట్‌గా మారితే..

ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితుల ఇందుకు ఏమాత్రం భిన్నంగా లేవు. ప్రభుత్వ భూములను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా అప్పగించేస్తున్నారు. అమరావతిలో వ్యవసాయ భూములనే కాకుండా, ఇళ్లను కూడా స్వాధీనం చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒడిగట్టింది. దీంతో భూములు కోల్పోయిన అన్నదాతలు గుండెపగిలి చచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వాలపై ప్రజల్లో అసంతృప్తి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ అసమ్మతిని అణచివేయడానికి దేశంలో ఉన్న హక్కుల కార్యకర్తలను, మేధావులను, రచయితలను, జర్నలిస్టులను, కళాకారులను ఏళ్ల తరబడి నిర్బంధిస్తోంది. 'ఉపా' చట్టానికి మరింత పదును పెట్టి ప్రయోగిస్తోంది. రాజకీయ ప్రత్యర్థులపైన ఎన్ ఐ ఏ, సీబీఐ, ఈడి వంటి దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోంది.

### గొంతెత్తవలసిన సమయం

ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులకు ఇలా భంగం వాటిల్లుతోంది. ఈ దేశాన్ని లౌకిక, ప్రజాతంత్ర రాజ్యంగా నిర్మించి, పరిరక్షించుకోవాలంటే, ప్రజాతంత్ర వాదులంతా పౌర, ప్రజాస్వామిక హక్కుల అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్త వలసిన సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో తిరుపతిలోని గంధమనేని శివయ్య భవన్ లో ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం రాష్ట్ర మహాసభలకు సన్నద్ధమవుతున్నారు. ఈ సభల్లో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్, పౌరహక్కుల నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ , సామాజిక ఉద్యమకారిణి బేలాబాటియా, ప్రముఖ గాంధేయవాది హిమాంశుకుమార్ తదితరులు పాల్గొననున్నారు.

## యూట్యూబ్‌లో సిల్వర్ బటన్ ఎప్పుడు వస్తుంది? 10,000 వ్యూస్‌కు ఎంత డబ్బు వస్తుంది?




మీరు యూట్యూబ్ ద్వారా డబ్బు సంపాదించాలంటే తగిన కంటెంట్ ఉండాలి. అది కూడా నాణ్యతతో కూడి వీడియోలను అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. మీరు త్వరగా సిల్వర్ బటన్ సంపాదించి గణనీయమైన ఆదాయాన్ని సంపాదించాలనుకుంటే నిరంతరం నాణ్యమైన కంటెంట్‌ను సృష్టించడం చాలా అవసరం.. నేడు యూట్యూబ్ కేవలం వీడియోలను చూడటానికి ఒక వేదిక కాదు, లక్షలాది మందికి ఆదాయం, గుర్తింపు ఇచ్చే వేదికగా మారింది. ప్రతి కొత్త సృష్టికర్త యూట్యూబ్‌లో సిల్వర్ బటన్‌ను ఎప్పుడు స్వీకరిస్తారో తెలుసా? అలాగే 10,000 వ్యూస్‌కు ఎంత డబ్బు సంపాదిస్తారో తెలుసా? సిల్వర్ ప్లే బటన్ అనేది ప్లాట్‌ఫామ్ దాని సృష్టికర్తలకు వారి విజయాలకు ఇచ్చే ప్రత్యేక అవార్డు. ఈ బటన్‌ను సబ్‌స్క్రైబర్‌ల ఆధారంగా కాకుండా, వ్యూస్‌ల ఆధారంగా ప్రదానం చేస్తారు. ఒక ఛానెల్ 100,000 సబ్‌స్క్రైబర్‌లను చేరుకున్నప్పుడు, అన్ని ్శీబుబఎవ విధానాలకు అనుగుణంగా ఉన్నప్పుడు అది సిల్వర్ బటన్‌ను అందుకుంటుంది. చాలా మంది ఈ అవార్డు మిలియన్ల వీక్షణలను పొందిన తర్వాత అందిస్తారని అనుకుంటారు. కానీ వాస్తవానికి సబ్‌స్క్రైబర్లే కీలకం.

**ఒక్కసారి ఛార్జ్ చేస్తే హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లిపోవచ్చు..!**

**సిల్వర్ బటన్ ఎలా పొందాలి?**

ఒక ఛానెల్ 100,000 మంది సబ్‌స్క్రైబర్‌లను చేరుకున్నప్పుడు యూట్యూబ్ స్వయంచాలకంగా సృష్టికర్తకు నోటిఫికేషన్‌ను పంపుతుంది. ఆ తర్వాత క్రియేటర్ యూట్యూబ్ స్టూడియోలో వారి అవార్డును్ఞయిమ్ చేసుకోవాలి. ఛానెల్‌ను ధృవీకరించిన తర్వాత యూట్యూబ్ సిల్వర్ బటన్‌ను పంపుతుంది. దీనికి కొంత సమయం పట్టవచ్చు. ఈ అవార్డు ఛానెల్ కృషి, స్థిరత్వానికి చిహ్నంగా పరిగణించవచ్చు. 10,000 వ్యూస్‌లకు ఎంత సంపాదిస్తారు? యూట్యూబ్‌లో 10,000 వ్యూస్‌లు పొందడం వలన నిర్ణీత మొత్తం హామీ ఇవ్వదు. ఆదాయాలు మీ ఛానెల్ వర్గం, మీ ప్రేక్షకుల దేశం, మీ వీడియోలో ప్రదర్శించబడే ప్రకటనల సంఖ్యపై ఆధారపడి ఉంటాయి. సాధారణంగా భారతదేశంలో 10,000 వ్యూస్‌కు మీరు రూ.150, రూ.400 మధ్య సంపాదించవచ్చు. అయితే ఈ సంఖ్య మారవచ్చు. యూట్యూబ్‌లో డబ్బు సంపాదించడం ప్రారంభించడానికి మీ ఛానెల్ ద్వారా ముందుగా డబ్బు ఆర్జించాలి. దీనికి 1,000 మంది సబ్‌స్క్రైబర్‌లు, గత 12 నెలల్లో 4,000 గంటల వ్యూస్ సమయం లేదా 90 రోజుల్లో 10 మిలియన్ల ాష్ట్రశీతీం వ్యూస్‌లు అవసరం. అప్పుడే మీరు మీ వీడియోలలోని ప్రకటనల నుండి సంపాదించడం ప్రారంభించవచ్చు.

**ఎక్కువ సంపాదించడానికి ఏం చేయాలి?**

మీరు త్వరగా సిల్వర్ బటన్ సంపాదించి గణనీయమైన ఆదాయాన్ని సంపాదించాలనుకుంటే నిరంతరం నాణ్యమైన కంటెంట్‌ను సృష్టించడం చాలా అవసరం. మీ ఛానెల్ కోసం ఒక నిర్దిష్ట అంశాన్ని ఎంచుకోండి. మీ ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వండి. అలాగే వీడియో నాణ్యతపై దృష్టి పెట్టండి. కాలక్రమేణా సబ్‌స్క్రైబర్‌లు, వ్యూస్‌లు పెరిగేకొద్దీ, ఆదాయాలు, గుర్తింపు రెండూ వస్తాయి.

## 10 సంవత్సరాలలో రూ.3 కోట్లు ఎలా సంపాదించాలి? ఆశ్చర్యపోయే బెస్ట్ ట్రిక్..!



మార్కెట్లో మంచి రాబడి సాధించేందుకు రకరకాల పెట్టుబడి మార్గాలు ఉన్నాయి. అయితే సిప్ లో ఇన్వెస్ట్ చేసినట్లయితే మంచి రాబడి సాధించవచ్చు. మీరు పది సంవత్సరాలలో 3 కోట్ల రూపాయల వరకు సంపాదించాలంటే నెలకు ఎంత సిప్ చేయాల్సి ఉంటుంది.. పూర్తి వివరాలు తెలుసుకుందాం.. ఈ ద్రవ్యోల్బణ యుగంలో రూ. 3 కోట్ల మూలధనాన్ని నిర్మించడం చాలా మందికి సుదూర కలలా అనిపిస్తుంది. అయితే, సరైన ప్రణాళిక, క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే ఈ లక్ష్యం సాధించవచ్చు. పెట్టుబడిదారులు ప్రతి నెలా క్రమశిక్షణతో పెట్టుబడి పెడితే వారు 10 సంవత్సరాలలో గణనీయమైన సంపదను నిర్మించుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్ ాఖాలు వంటి ఎంపికలు దీర్ఘకాలికంగా సమ్మేళనం చేసే ప్రయోజనాన్ని అందిస్తాయి. 10 సంవత్సరాలలో రూ. 3 కోట్లు సేకరించడానికి ప్రతి నెలా ఎంత ఎట్టుబడి అవసరమో తెలుసుకుందాం.

**10 సంవత్సరాలలో రూ. 3 కోట్ల లక్ష్యన్ని ఎలా నిర్దేశించుకోవాలి?**

ఏదైనా పెట్టుబడి ఒక లక్ష్యన్ని నిర్దేశించుకోవడంతో ప్రారంభమవుతుంది. ఇక్కడ 10 సంవత్సరాలలో రూ.3 కోట్ల మూలధనాన్ని నిర్మించడం లక్ష్యం. సమయం, మొత్తం స్పష్టంగా ఉన్నప్పుడు, పెట్టుబడి దిశను నిర్ణయించడం సులభం అవుతుంది. ఇది పెట్టుబడిదారులు సరైన పథకాన్ని ఎంచుకోవడానికి సహాయపడుతుంది. పెట్టుబడి అంతరాయం కలిగించే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### ఎందుకు సులభమైన మార్గం:

(సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) అంటే ప్రతి నెలా ఒక స్థిర మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం. ఇది మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావాన్ని తగ్గిస్తుంది. కాంపౌండింగ్ కాలక్రమేణా సంపద వేగంగా వృద్ధి చెందడానికి అనుమతిస్తుంది. చిన్న పెట్టుబడులు గణనీయమైన కార్పస్‌ను పెంచుతాయి. అందుకే సిప్ దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహంగా పరిగణిస్తారు.

**లక్ష్యం 10 సంవత్సరాలలో రూ. 3,00,00,000**
**నెలవారీ పెట్టుబడి రూ.1,29,000**
**అంచనా వేసిన మొత్తం పెట్టుబడి రూ. 1,55,00,000**
**అంచనా వేసిన రాబడి రూ. 1,45,00,000**
**మొత్తం నిధులు రూ. 3,00,00,000**
**అంచనా వేసిన వార్షిక రాబడి సంవత్సరానికి 12%**

**మీరు ప్రతి నెలా ఎంత పెట్టుబడి పెట్టాలి?**

ఒక పెట్టుబడిదారుడు సగటున 12% వార్షిక రాబడిని ఊహించినట్లయితే వారు నెలకు సుమారు రూ.129,000 పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది. 10 సంవత్సరాలలో మొత్తం పెట్టుబడి సుమారు రూ.15,500,000 అవుతుంది. దీనిపై అంచనా వేసిన రాబడి సుమారు రూ.14,500,000 కావచ్చు. అందువలన మొత్తం కార్పస్ రూ.30,000,000 చేరుకోవచ్చు.

### రిస్క్, రాబడిని ఎలా అర్థం చేసుకోవాలి?

సిప్ రాబడి మార్కెట్‌పై ఆధారపడి ఉంటుంది. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌లు అధిక రాబడిని అందించగలవు. కానీ అవి రిస్క్‌ను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల పెట్టుబడి పెట్టే ముందు మీ రిస్క్ సామర్థ్యాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. మీరు తక్కువ రిస్క్ తీసుకోవాలనుకుంటే మీరు వివిధ పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. ఒకే ఒక్క ఫండ్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల రిస్క్ పెరుగుతుంది. అందుకే మీ పెట్టుబడులను లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్, స్మాల్-క్యాప్ ఫండ్లలో విస్తరించడం మంచిది. ఇది రిస్క్‌ను వ్యాపింపజేస్తుంది. స్థిరమైన రాబడిని నిర్ధారిస్తుంది. దీర్ఘకాలంలో మీ పెట్టుబడులను సురక్షతంగా చేస్తుంది.

## మందు బాబులకు గుడ్‌న్యూస్.. ఇకపై ఖాళీ బాటిల్ తిరిగి ఇచ్చి బదులుగా డబ్బు తీసుకోండి..!



తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో 4,829 మద్యం దుకాణాలు పనిచేస్తున్నాయి. ఇక్కడ అమ్మే మద్యం సీసాల నుండి ప్రజలు మద్యం తాగి, వీధుల్లో, ఇతర బహిరంగ ప్రదేశాలలో పారవేస్తు?న్నారు. దీనివల్ల సాధారణ ప్రజలు, డ్రైవర్లు, పశువులకు గణనీయమైన అసౌకర్యం కలుగుతుంది. ఈ నేపథ్యంలో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో 4,829 మద్యం దుకాణాలు పనిచేస్తున్నాయి. ఇక్కడ అమ్మే మద్యం సీసాల నుండి ప్రజలు మద్యం తాగి, వీధుల్లో, ఇతర బహిరంగ ప్రదేశాలలో పారవేస్తు?న్నారు. దీనివల్ల సాధారణ ప్రజలు, డ్రైవర్లు, పశువులకు గణనీయమైన అసౌకర్యం కలుగుతుంది. ఈ నేపథ్యంలో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఖాళీ మద్యం సీసాలను బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా నిరోధించడానికి ఒక ముఖ్యమైన పథకం ప్రారంభించింది. ఈ పథకం కింద, ఖాళీ మద్యం సీసాలను మద్యం దుకాణానికి తిరిగి ఇచ్చినందుకు 10 రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ పథకం మంగళవారం, జనవరి 6 నుండి చెన్నైలో ప్రారంభించడం జరిగింది. తమిళనాడులోని మద్యం ప్రియులు మద్యం సేవించడం, ఖాళీ మద్యం సీసాలను బహిరంగ ప్రదేశాల్లో విసిరేయకుండా ఈ చర్యలు చేపట్టింది. మీరు అసలు ధర కంటే రూ. 10 అదనంగా చెల్లింపు పొందుతారు.

## మారిన తత్కాల్ ట్రికెట్ బుకింగ్ రూల్స్..! ? ప్రయాణికులు కచ్చితంగా తెలుసుకోవాల్సిన విషయాలు ఇవే..



భారతీయ రైల్వే తత్కాల్ ట్రికెట్ బుకింగ్ నిబంధనలను మార్చింది. ఇకపై ాూజ క్లాస్ ఉదయం 10 గంటలకు, నాన్-ాూజ క్లాస్ ఉదయం 11 గంటలకు ఒక రోజు ముందు బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి. ా=ా కౌంటర్లలో ాూ విధానం ప్రవేశపెట్టారు. భారతీయ రైల్వే తత్కాల్ ట్రికెట్ల బుకింగ్ రూల్స్‌ను మార్చింది. ఈ మార్పుల తర్వాత రైలు బయలుదేరే ఒక రోజు ముందుగానే తత్కాల్ ట్రికెట్లు బుక్ చేసుకోవచ్చు. రైలు బయలుదేరే ఒక రోజు ముందు ఉదయం 10 గంటల నుండి ాూజ క్లాస్, ఉదయం 11 గంటల నుండి తత్కాల్ బుకింగ్ ప్రారంభం అవుతుంది. ఉదాహరణకు రైలు 5వ తేదీన బయలుదేరుతుంది అనుకుంటే ప్రయాణీకుడు 4వ తేదీన ఉదయం 10 గంటలకు ాూజ కోచ్‌లకు, నాన్-ాూజ తరగతులకు ఉదయం 11 గంటలకు తత్కాల్ ట్రిట్‌ను బుక్ చేసుకోవచ్చు. ఇటీవల రైల్వే మంత్రిత్వ శాఖ తత్కాల్ ట్రికెట్ల బుకింగ్‌లో పారదర్శకత పెంచేలా ఉద్దేశంతో అనేక చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఆన్‌లైన్ తత్కాల్ బుకింగ్‌లకు ఆధార్ తప్పనిసరి, ా=ా కౌంటర్లు, ఏజెంట్లలో సిస్టమ్ ఆధారిత ాూ తప్పనిసరి, అధీకృత ఏజెంట్లకు బుకింగ్ సమయ పరిమితి వంటి చర్యలు తీసుకున్నారు. ప్రయాణీకులు సూచించిన గుర్తింపు రుజువులలో ఏదైనా (ఒరిజినల్‌లో) తీస్తుళ్లాలి. ముఖ్యంగా ఏదైనా ప్రయాణీకుడు అసలు పత్రాన్ని సమర్పించకపోతే, ట్రిట్ లేకుండా ప్రయాణించినట్లుగా పరిగణించి, ఫైన్ వేస్తారు. ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సీరియల్ నంబర్ ఉన్న ఫోటో గుర్తింపు కార్డు, గుర్తింపు పొందిన పాఠశాల/కళాశాల వారి విద్యార్థుల కోసం జారీ చేసిన ఫోటో ఉన్న విద్యార్థి గుర్తింపు కార్డు, ఫోటో ఉన్న జాతీయం చేసిన బ్యాంకు పాస్‌బుక్, లామినేటెడ్ ఫోటో ఉన్న బ్యాంకులు జారీ చేసిన ్రడిట్ కార్డులు, రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థ, జిల్లా పరిపాలన, మున్సిపల్ సంస్థలు, పెంచ్ అడ్మినిస్ట్రేషన్ జారీ చేసిన సీరియల్ నంబర్ కలిగిన ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి ఋజుకి చూపించాల్సి ఉంటుంది.

## ఫిబ్రవరి 1న బడ్జెట్.. ఈ తేదీ మారుతుందా? ఎందుకో తెలుసా?




ఖఅఱశీఅ దీబఝస్త్రవ్ 2026: సాధారణంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర బడ్జెట్ ఉంటుంది. ఈ బడ్జెట్ కోసం సామాన్య ప్రజల నుంచి ఉన్నత వర్గాల వరకు ఎంతగానో ఎదురు చూస్తుంటారు. అయితే ఈ సారి బడ్జెట్ తేదీ మారుతుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కారణం ఏంటో తెలుసా? ప్రతి సంవత్సరం లాగే దేశం బడ్జెట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. కానీ ఈసారి తేదీ విషయంలో కొంత గందరగోళం ఉంది. కారణం ఫిబ్రవరి 1న ఆదివారం ఉండటం. ప్రభుత్వ కార్యాలయాలు సాధారణంగా ఆదివారాల్లో మూసి ఉంటాయి.

### ప్రభుత్వ సన్నాహాలు ఏమిటి?

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాబోయే 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ప్రభుత్వ వర్గాల నివేదికల ప్రకారం, ఫిబ్రవరి 1వ తేదీన ఆదివారం వచ్చినప్పటికీ, ఆ రోజే బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే ఈ విషయంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఈ ఉత్కంఠకు తెరదించేందుకు బుధవారం కీలకమైన సమావేశం జరగనుంది. పార్లమెంటరీ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (జఙూా) ఈ సమావేశంలో పార్లమెంటు బడ్జెట్ సమావేశాల తేదీలను, అలాగే బడ్జెట్ సమర్పణ రోజును ఖరారు చేస్తారు. కమిటీ ఆమోదిస్తే భారతదేశ చరిత్రలో పార్లమెంటు సెలవు దినాన సమావేశమై బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం అరుదైన సందర్భాలలో ఒకటి అవుతుంది. గత ప్రభుత్వాలు ప్రత్యేక పరిస్థితులలో ఆదివారాల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టాయి. అందుకే ఇది అసాధ్యం కాదు. యూట్యూబ్‌లో సిల్వర్ బటన్ ఎప్పుడు వస్తుంది? 10,000 వ్యూస్‌కు ఎంత డబ్బు వస్తుంది?

### జనవరి 28 నుండి సెషన్ ప్రారంభం కావచ్చు:

బడ్జెట్ సమావేశాల తాత్కాలిక షెడ్యూల్ చాలా ఆసక్తికరంగా ఉంది. జనవరి 28న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కావచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో ఈ సమావేశాలు ప్రారంభమవుతాయి. మరుసటి రోజు జనవరి 29న, ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యంపై నివేదిక కార్డు అయిన ఆర్థిక సర్వేను సమర్పించనున్నారు. దీని తరువాత జనవరి 30, 31 తేదీలు సెలవు దినాలుగా మారే అవకాశం ఉంది. ప్రభుత్వం ఫిబ్రవరి 1 తేదీకి కట్టుబడి ఉంటే ఆదివారం దేశానికి కొత్త బడ్జెట్ అందుతుంది. ఈ రోజు సాధారణ ప్రజలకు కూడా ప్రత్యేకంగా ఉంటుంది. ఎందుకంటే ఈ సెలవుదినం ఆర్థిక మంత్రి ప్రసంగం మొత్తాన్ని ఇంటి నుండే హాయిగా వినడానికి, వారి జేబులపై పడే ప్రభావాల గురించి అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

## వెండి భూమి అని ఏ దేశాన్ని పిలుస్తారు..? దాన్ని వెనక ఉన్న కథ తెలిస్తే అవాక్కే..




గత కొంత కాలంగా వెండి ధరలు అంతకంతకూ పెరుగుతూ సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. మరోవైపు ఇన్వెస్టర్లకు మాత్రం లాభాలు తెచ్చిపెడుతుంది. అయితే వెండి భూమి అని ఏ దేశాన్ని అంటారో మీకు తెలుసా..? తెలియకపోతే ఇప్పుడు ఆ ఆసక్తికర విషయాల గురించి తెలుసుకుందాం.. ప్రపంచ పటంలో అర్జెంటీనా అనగానే మనకు ఫుట్‌బాల్ లేదా అందమైన పర్వత శ్రేణులు గుర్తుకు వస్తాయి. కానీ ఈ దేశం పేరు వెనుక ఒక అద్భుతమైన చరిత్ర ఉంది. లాటిన్ భాషలో అర్జెంటమ్ అంటే వెండి. ఈ పదం నుండే అర్జెంటీనా అనే పేరు పుట్టింది. అందుకే దీనిని ప్రపంచవ్యాప్తంగా వెండి భూమి అని పిలుస్తారు. 16వ శతాబ్దంలో ఈ ప్రాంతానికి వచ్చిన స్పానిష్, పోర్చుగీస్ అన్వేషకులు.. ఇక్కడ అపారమైన వెండి నిక్షపాలు ఉన్నాయని నమ్మేవారు. ముఖ్యంగా రియో డి లా ప్లాటా నదీ తీర ప్రాంతం ద్వారా లోతట్టు ప్రాంతాల నుండి వెండి రవాణా జరుగుతుందని వారు భావించారు. స్పానిష్ భాషలో ప్లాటా అంటే వెండి. ఈ నది పేరు మీదుగానే కాలక్రమేణా ఈ దేశానికి వెండితో ముడిపడి ఉన్న అర్జెంటీనా అనే పేరు స్థిరపడిపోయింది.

### ఖనిజ సంపదకు నిలయం

కేవలం పేరులోనే కాదు వాస్తవంగా కూడా అర్జెంటీనా ఖనిజ వనరులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది. కాటమార్కా, శాంటా క్రజ్, జుజుయ్, శాన్ జువాన్ వంటి ప్రావిన్సులలో భారీ స్థాయిలో వెండి, బంగారం, రాగి, సీసం నిక్షపాలు ఉన్నాయి. ప్రపంచ ప్రసిద్ధ ఆండియన్ మెటలోజెనిక్ బెల్ట్‌లో భాగం కావడంతో ఇక్కడ మైనింగ్ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోంది.

### ప్రపంచ మార్కెట్‌లో అర్జెంటీనా స్థానం

ప్రపంచవ్యాప్తంగా మెక్సికో, చైనా వెండి ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నప్పటికీ దక్షిణ అమెరికా ఖండంలో పెరూ, బొలీవియాలతో పోటీ పడుతూ అర్జెంటీనా కీలక ఉత్పత్తిదారుగా ఎదుగుతోంది. ఇక్కడి ఆధునిక మైనింగ్ ప్రాజెక్టులు అంతర్జాతీయ ఎగుమతి రంగంలో దేశ గౌరవాన్ని పెంచుతున్నాయి. అర్జెంటీనా అంటే కేవలం ఒక దేశం పేరు మాత్రమే కాదు అది ఒక సంస్కృతి, ఒక చారిత్రక వారసత్వం, ప్రకృతి ప్రసాదించిన వెండి సిరి. వలసరాజ్యాల కాలం నాటి ఇతిహాసాల నుండి నేటి ఆధునిక మైనింగ్ పరిశ్రమ వరకు అర్జెంటీనా తన వెండి గుర్తింపును సగర్వంగా చాటుకుంటూనే ఉంది.


## సరికొత్త లుక్‌తో రియల్‌మీ నుంచి నయా మొబైల్.. ఆశ్చర్యపోయే ఫీచర్స్.. ధర ఎంతో తెలుసా?

రియల్‌మీ నుంచి సరికొత్త స్మార్ట్ ఫోన్లు విడుదల అవుతున్నాయి. ఇప్పుడు రియల్‌మీ 16 ప్రో సిరీస్‌లో సరికొత్త రెండు మొబైల్‌ను మార్కెట్లో విడుదల అయ్యాయి. అయితే ఈ సీరిస్‌లు సరికొత్త లుక్‌తో పాటు అద్భుతమైన ఫీచర్స్‌ను పరిచయం చేస్తోంది కంపెనీ. మరి వీటి ధర, ఇతర వివరాలు తెలుసుకుందాం.. మంగళవారం రియల్‌మీ భారతదేశంలో రియల్‌మీ 16 ప్రో సిరీస్‌ను అధికారికంగా ప్రారంభించడంతో దాని ప్రీమియం స్మార్ట్‌ఫోన్ పోర్ట్‌ఫోలియోను విస్తరించింది. ఈ కొత్త లైనప్‌లో రెండు మోడళ్లు ఉన్నాయి. రియల్‌మీ 16 ప్రో 5+, మరింత అధునాతనమైన రియల్‌మీ 16 ప్రోం 5+. రెండు మోడళ్లు ఎగువ మధ్య-శ్రేణి విభాగంలో పోటీ పడటానికి సిద్ధంగా ఉన్నాయి.

**డిజైన్, కలర్స్ ఆప్షన్లు:**

రియల్‌మే 16 ప్రో సిరీస్ ప్రఖ్యాత జపనీస్ డిజైనర్ నవోటో ఫుకాసావా సహకారంతో రూపొందించిన కంపెనీ అర్బన్ వైల్డ్ డిజైన్‌ను స్వీకరించింది. రెండు ఫోన్‌లు మాస్టర్ గోల్డ్, మాస్టర్ గ్రే రంగులలో అలాగే భారతదేశానికి ప్రత్యేకమైన రంగు ఎంపికలలో అందుబాటులో ఉన్నాయి. రియల్‌మే 16 ప్రో 5+ ఆర్చిడ్ పర్పుల్ రంగులో వస్తుంది. అయితే ప్రోం వేరియంట్ కామెల్లియా పింక్ రంగులో లభిస్తుంది.

**యూట్యూబ్‌లో సిల్వర్ బటన్ ఎప్పుడు వస్తుంది? 10,000 వ్యూస్‌కు ఎంత డబ్బు వస్తుంది?**




**Realme 16 Pro సిరీస్ భారతదేశంలో ధర**

ధర రూ.31,999. 8+దీ ం 256+దీ మోడల్ ధర రూ.33,999, టాప్- ధర రూ.36,999. వేరియంట్ ధర రూ.39,999. 144 వరకు రిఫ్రెష్ రేట్ ఉంటుంది.

## జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీల్లో జగిత్యాల విద్యార్థి...



జగిత్యాల/**ఆకాంక్ష జనవరి 07:** జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు జగిత్యాల జిల్లాకు చెందిన విద్యార్థి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణంగా మారింది. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన శ్రీ చైతన్య హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న షోయబ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల మెదక్ జిల్లాలో నిర్వహించిన సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో షోయబ్ ప్రతిభావంతమైన ఆటతీరుతో ఆకట్టుకుని సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు.ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు హరియాణా రాష్ట్రం జజ్జర్‌లోని సంస్కారం యూనివర్సిటీలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున షోయబ్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు శ్రీ చైతన్య పాఠశాల కరస్పాండెంట్ క్యాతం గంగారెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో క్రమశిక్షణతో కూడిన ఆటతీరు, పట్టుదల, జట్టు స్ఫూర్తితో షోయబ్ రాణించాడని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా షోయబ్ తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## హైదరాబాద్ శివారులో మినీ లారీ బోల్తా....



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 07:** హైదరాబాద్ శివారులో మినీ లారీ బోల్తా పడిన ఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. ఆరాంఘర్ నుంచి అత్తాపూర్ వైపు ఇటుకల లోడ్‌తో వెళ్తున్న మినీ లారీ శివరాంపల్లి వద్ద పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నంబర్ 289 సమీపానికి చేరుకోగానే టైరు పేలింది. దీంతో లారీ అదుపు తప్పి రోడ్డుపై బోల్తా పడింది.ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఘటన సమయంలో వెనుకవైపు ఇతర వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు పోలీసులు తెలిపారు. లారీ బోల్తా పడటంతో రోడ్డుపై ఇటుకలు చెల్లాచెదురుగా పడ్డాయి. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు జీహెచ్‌ఎంసీ జేసీబీ సహాయంతో రోడ్డుపై పడిన ఇటుకలను తొలగించారు.లారీ రోడ్డుకు అడ్డంగా ఉండటంతో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది. అనంతరం వాహనాన్ని పక్కకు తరలించి రాకపోకలను పునరుద్ధరించారు. పోలీసులు ఘటనపై వివరాలు సేకరించారు.

## వరంగల్ జిల్లా కొడకండ్లలో విషాదం....

### అలీంపూర్ దుర్గమ్మ గుడి వద్ద కారు బోల్తా, ఒకరి మృతి...



వరంగల్/**ఆకాంక్ష జనవరి 07:** వరంగల్ జిల్లా కొడకండ్ల మండలం అలీంపూర్ గ్రామ పరిధిలోని దుర్గమ్మ గుడి సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కొడకండ్ల వాసులు కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా వారి కారు అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా, మరికొందరికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు ఇంకా వెల్లడికాలేదు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంతో అలీంపూర్, కొడకండ్ల ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## నాగ్సాన్పల్లి పాఠశాలలో నూతన యూనిఫామ్ కార్యక్రమం..



మెదక్/**ఆకాంక్ష జనవరి 07:**మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ప్రాథమిక పాఠశాల నాగసాన్ పల్లిలో బుధవారం పాఠశాల తల్లిదండ్రులు సమకూర్చిన స్పోర్ట్స్ డ్రెస్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చైర్మన్ , గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులు తల్లిదండ్రుల సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం వీటిని విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. గ్రామపంచాయతీ నూతన వర్గ సభ్యులైన గ్రామ సర్పంచ్ దండం సుశీల దుర్గేష్, ఉప సర్పంచ్ మహమ్మద్ సిరాజ్ మరియు వార్డ్ మెంబర్లు కు పాఠశాల తరపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఏఏపీసీ చైర్మన్ చంద్రమ్మ, గ్రామ విశ్రాంత ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, రాజు, శ్రవణ్ కుమార్, సంధ్యారాణి మరియు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## నాగ్సాన్పల్లి పాఠశాలలో నూతన యూనిఫామ్ కార్యక్రమం..



మెదక్/**ఆకాంక్ష జనవరి 07:** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ప్రాథమిక పాఠశాల నాగసాన్ పల్లిలో బుధవారం పాఠశాల తల్లిదండ్రులు సమకూర్చిన స్పోర్ట్స్ డ్రెస్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చైర్మన్ , గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులు తల్లిదండ్రుల సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం వీటిని విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. గ్రామపంచాయతీ నూతన వర్గ సభ్యులైన గ్రామ సర్పంచ్ దండం సుశీల దుర్గేష్, ఉప సర్పంచ్ మహమ్మద్ సిరాజ్ మరియు వార్డ్ మెంబర్లు కు పాఠశాల తరపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఏఏపీసీ చైర్మన్ చంద్రమ్మ, గ్రామ విశ్రాంత ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, రాజు, శ్రవణ్ కుమార్, సంధ్యారాణి మరియు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఆరోగ్య పరికరాల అందజేత....



నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 07:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సింగ్ అధికారి ఏ.ఉమాదేవి పలు వార్డులకు రోగుల నిత్య ఆరోగ్య సేవలకు అవసరమైన కీలక ఆరోగ్య పరికరాలను అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. బుధవారం ఆమె స్వంత ఖర్చుతో ఆసుపత్రిలోని గైనిక్, పీఐసీయూ, ఆర్థోపెడిక్ వార్డులకు ఉపయోగపడే పరికరాలను అందజేశారు.ప్రతిరోజూ గర్భిణీ మహిళల ఆరోగ్య పరీక్షలకు అత్యంత అవసరమైన డాప్లర్ మెషీన్‌ను గైనిక్ వార్డుకు అందజేయడం ద్వారా మాతృ ఆరోగ్య సేవలు మరింత మెరుగు పడనున్నాయని డాక్టర్ శేఖర్ పేర్కొన్నారు. అలాగే నవజాత శిశువులు, చిన్నారుల చికిత్సలో ఉపయోగపడే ఇన్ఫాంట్ వెయిన్ ఐడెంటిఫైయర్ మెషీన్‌ను పీఐసీయూ వార్డుకు అందజేయడం వల్ల చికిత్స వేగవంతంగా, సమర్థవంతంగా జరిగే అవకాశం ఏర్పడిందన్నారు. అదేవిధంగా ఆర్థోపెడిక్ వార్డులో నిత్యం అవసరమయ్యే సిల్వర్ వాకర్ స్టాండ్‌ను కూడా ఉమాదేవి అందజేయడం అభినందనీయమని అన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తూనే రోగుల అవసరాలను గుర్తించి, సేవాభావంతో పరికరాల అందజేతకు ముందుకు రావడం ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ప్రశంసించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవల నాణ్యత పెంపుకు ఇలాంటి వ్యక్తిగత దాతృత్వాలు ఎంతో దోహదపడతాయని వైద్యులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సుప్రియ, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్ గౌడ్, డాక్టర్ రాజు, నర్సింగ్ సూపరింటెంట్ మంజుల, హెడ్ నర్సులు పద్మ, అమృత, నిర్మల, నర్సింగ్ అధికారి ఎం.ఆనంద్ కుమార్‌తో పాటు ఇతర నర్సింగ్ అధికారులు, ఆరోగ్య సిబ్బంది ఉమాదేవిని అభినందించారు. రోగుల సంక్షేమమే లక్ష్యంగా ఇలాంటి సేవలు కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# పెద్దల అంగీకార గోడలు కూల్చలేక...ప్రేమజంట బలవన్మరణం...

### ప్రియురాలు ఉరి, ప్రియుడు పెట్రోల్‌తో నిప్పంటించుకుని ఆత్మహత్య...

### ప్రేమకు అడ్డుగా నిలిచిన పెద్దల నిరాకరణౌ

### రెండు కుటుంబాలకు తీరని దుఃఖం...

### గ్రామాన్ని కుదిపేసిన ప్రేమజంట ఆత్మహత్యల ఘటన...





రంగారెడ్డి/**ఆకాంక్ష జనవరి 07:** ఇద్దరు ప్రేమించుకున్నారు.ప్రేమతో కలిసి జీవించాలని కలలు కన్న యువ హృదయాలు చివరకు చావునే శరణ్యంగా ఎంచుకున్నాయి. పెద్దల అంగీకారం లేకపోవడం, కుటుంబాల మధ్య ఏర్పడిన ఒత్తిడి, మానసిక వేదనౌ ఇవన్నీ కలిసి ప్రేమికుల ఆత్మహత్యకు ధరి తీశాయి.యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో హృదయవిదారక ఘటన చోటు చేసుకుంది. ఒక రోజు తేడాతో ప్రియురాలు, ప్రియుడు ఆత్మహత్యలకు పాల్పడటంతో గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలను సీఐ సత్యనారాయణ వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన పోతురాజు అలివేలు కూతురు పోతురాజు పూజ (16) ఇబ్రహీంపట్నంలోని కార్తికేయ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. పూజ తండ్రి పదహారేళ్ల క్రితమే మృతి చెందడంతో తల్లి అలివేలు కుమారుడు, కుమార్తెను కష్టపడి పెంచి పోషించింది.అదే గ్రామానికి చెందిన సిద్ధగోని యాదయ్య కుమారుడు సిద్ధగోని మహేష్ (20)తో పూజకు గత నాలుగుఐదు నెలలుగా పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారింది. జీవితాంతం కలిసి ఉండాలని నిర్ణయించుకున్న వీరి విషయం ఇరు కుటుంబాలకు తెలిసింది. అయితే పెద్దలు అంగీకరించకపోవడంతో వీరిని కలుసుకోకుండా కట్టడి చేశారు. ఈ పరిస్థితి ఇద్దరినీ తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేసింది.ఇటీవల మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న పూజ కూడా మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఆమెను కూడా కుటుంబసభ్యులు రక్షించారు. అయినప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకకపోవడంతో మానసిక వేదన మరింత పెరిగినట్లు పోలీసులు తెలిపారు.ఇదిలా ఉండగా మహేష్ పూజ తాత నారయ్యకు ఫోన్ చేసి "నేను ప్రేమించిన పూజతో పెళ్లి చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటాను" అంటూ బెదిరించినట్లు సమాచారం. ఈ విషయం పూజకు తెలియడంతో ఆమె తీవ్ర ఆందోళనకు గురైంది. తన ప్రియుడు ఏ క్షణంలో ఏమి చేస్తాడోనన్న భయంతో మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది.పూజ మృతి వార్త మేడిపల్లి గ్రామంలో కలకలం రేపింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. సాయంత్రం మృతదేహాన్ని గ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. యువతి మృతితో గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది. ప్రియురాలు ఉరేసుకొని మృతి చెందిన విషయం తెలిసిన మరుసటి రోజు బుధవారం మహేష్ హయత్‌నగర్ పరిధిలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.ఒకే గ్రామానికి చెందిన ప్రేమజంట ఒక రోజు తేడాతో బలవన్మరణాలకు పాల్పడటంతో మేడిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇరు కుటుంబాల్లో రోదనలు మిన్నంటాయి. యువత మనస్తత్వం, కుటుంబ ఒత్తిళ్లు, పెద్దల అంగీకారం లేకపోవడం వంటి అంశాలపై గ్రామంలో చర్చ సాగుతోంది. ఈ ఘటనపై గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెద్దపల్లి మున్సిపలో 'పెద్ద' సమస్యల కేంద్రమా...?

### అధికారుల నిర్లక్ష్యంపై భగ్గుమన్న బీజేపీ...



పెద్దపల్లి టౌన్/**ఆకాంక్ష జనవరి 07:**అందమైన పట్టణంగా ఎదగాల్సిన పెద్దపల్లో నేడు సమస్యల గూడుఅబశ్రీశ్రీగా మారిందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండిపడింది. మున్సిపల్ పాలనలో తీవ్ర లోపాలు, అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రజల మౌలిక సదుపాయాల కోసం పోరాటం చేస్తామని హెచ్చరిస్తూ అధికారులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.పట్టణమంతా దోమల మోతతో అల్లాడుతోందని, ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టక పోవడంతో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని బీజేపీ నేతలు ఆరోపించారు. డెంగ్యూ, మలేరియా భయంతో ప్రజలు వణుకుతున్నా మున్సిపల్ యంత్రాంగం నిద్ర మత్తులో ఉందని విమర్శించారు.రాజీవ్ రహదారిపై ట్రాఫిక్ నరకాన్ని తలపిస్తోందని, పదేళ్లుగా బైపాస్ రోడ్డు మాటలకే పరిమితమైందని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం, పార్కింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. చందపల్లిలో మూడు వార్డులకు ఒకే ఒక్క చెత్త ట్రాక్టర్ ఉండటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. పట్టణం చెత్తపల్లిగా మారుతోందని, బ్రిడ్జిలు శిథిలావస్థకు చేరినా, సుభాష్‌నగర్, ఉదయనగర్, మొగల్పుర వంటి ప్రాంతాల్లో రోడ్లు గుంతలమయమైనా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మిషన్ భగీరథ పేరుతో రోడ్లన్నీ తవ్వి వదిలేశారని, నీళ్లు రావడం అటుంచి లీకేజీలతో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని బీజేపీ నేతలు ఆరోపించారు. ప్రజలకు తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు రోజురోజుకీ పెరుగుతున్నాయని చెప్పారు.2019లో రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఇప్పటికీ అమలుకి నోచుకోలేదని, ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతూ ప్రజల జీవనం దుర్భరంగా మారిందని తెలిపారు. అభివృద్ధి ప్రణాళికలు కాగితాలకే పరిమితమవుతున్నాయని విమర్శించారు.మున్సిపల్ కమిషనర్ ఏసీ గదులకే పరిమితం కాకుండా ప్రజల మధ్యకు వచ్చి సమస్యలు ప్రత్యక్షంగా చూడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు, రామ్ సింగ్, తంగెడా రాజేశ్వరరావు, పల్లె సదానందం, వొల్లే తిరుపతి, ఈర్ల శంకర్, వెన్నంపల్లి శ్రీనివాస్‌లతో

# సోలార్ ప్లాంట్ పనులు నిలిపివేసి పేద ప్రజలను కోవాలి...

### అభివృద్ధి పేరుతో దళితుల జీవితాలు చిన్న భిన్నం చేస్తున్న ప్రభుత్వం...





పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 07:** పెద్దపల్లి జిల్లా మంథని మండలం దుబ్బపల్లి గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు పేరుతో నిరుపేద దళిత కుటుంబాల భూములను గుంజుకుంటున్నారని గ్రామస్థులు, బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో పల్లె ప్రకృతి వనం, స్మశానం, వాటికల పేరుతో దళితుల భూములను తీసుకొని వారిని రోడ్డున పడేశారని, ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చినా అదే ధోరణి కొనసాగుతోందని వారు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని 173 సర్వే నంబర్ల పరిధిలో సుమారు 153 ఎకరాల భూమి ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ భూముల్లో దాదాపు 20 మంది దళిత కుటుంబాలు గత 40 సంవత్సరాలుగా 30 నుంచి 40 ఎకరాల వరకు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే మిగతా భూమి ఎక్కువ భాగం పెత్తందారుల ఆధీనంలో ఉండటంతో, వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేస్తూ, బలహీన వర్గాలైన దళితులపై మాత్రం కఠినంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.సాగు చేసుకుంటున్న భూములను కోల్పోతే జీవనాధారం కోల్పోయినట్లేనని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి లేకుండా కుటుంబాలు ఆకలితో అలమటించే పరిస్థితి ఏర్పడుతుందని, పిల్లల చదువులు కూడా అర్థాంతరంగా ఆగిపోయే ప్రమాదం ఉందని వారు తెలిపారు. అభివృద్ధి పేరుతో చేపడుతున్న కార్యక్రమాలు పేదల జీవితాలను నాశనం చేయకూడదని, ముందుగా వారి హక్కులను కాపాడాలని కోరుతున్నారు. ప్రభుత్వం నిజంగా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంటే, ముందుగా గ్రామంలోని భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, ఎక్కడ నిజంగా ఖాళీ భూములు ఉన్నాయో గుర్తించి అక్కడే సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని బాధితులు సూచిస్తున్నారు. నిరుపేద దళిత కుటుంబాల సాగుభూములను తీసుకోకుండా, వారికి న్యాయం చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఎట్టి పరిస్థితుల్లోనైనా సోలార్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలంటే, భూములు కోల్పోయే కుటుంబాలకు ప్రత్యామ్నాయంగా మరోచోట భూమి కేటాయించాలి లేదా ఒక్కో కుటుంబానికి ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించి జీవన భద్రత కల్పించాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, దుబ్బపల్లి గ్రామంలోని దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పరీక్షలలో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలి....

### హీటర్ అందించిన కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినులు..

### రంగంపల్లి లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్...



పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 07:** రానున్న 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ రంగంపల్లి లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెరుగుతున్న చలి తీవ్రత నేపథ్యంలో విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా అందించిన 5 వేల లీటర్ల సామర్థ్యం గల హీట్ పంప్ సరిగ్గా పని చేస్తుందా, పిల్లలకు ఉపయోగ పడుతుందా అనే వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.అర్ధ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఎల్లా చదువుతున్నారు.పిల్లలకు స్టడీ అవర్స్ సరిగా జరుగుతున్నాయా వంటి వివరాలపై ఆరా తీశారు. 10వ తరగతి , ఇంటర్ విద్యార్థినులు బాగా చదువు కోవాలని, ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంచి నాణ్యమైన ఆహారం అందించాలని, గురుకులం లోని వంటశాల ను పరిశీలించిన కలెక్టర్ కూరగాయలు పండ్లు, పాలు , సన్న బియ్యం ఇతర పదార్థాలు సరిగ్గా సరఫరా అవుతున్నాయా వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు తాజా కూరగాయలు మాత్రమే ఆహారంలో వినియోగించాలని, స్టోర్ చేసిన ఆహారం పిల్లలకు అందించ వద్దని ఎప్పటికప్పుడు వేడివేడిగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలకు 5000 లీటర్ల హీటర్ అందించినందుకు విద్యార్థులు కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాకా విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వండి...

### మున్సిపల్ శాఖకు వివిధ కుల సంఘ నాయకుల విన్నపం...



పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 07:** మాజీ కేంద్రమంత్రి, దివంగత నేత కాకా వెంకటస్వామి విగ్రహాన్ని పెద్దపల్లిలోని సుభాష్ నగర్ వద్ద ఏర్పాటు చేయడానికి తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ మహనీయుల ఆశయ సాధన సంఘం నాయకులు వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి బుధవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు.అదే స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరొందిన కాకా వెంకటస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.7 సార్లు ఎంపీగా, 3 సార్లు ఎమ్మెల్యేగా,3 సార్లు కేంద్ర మంత్రిగా కాకా వెంకటస్వామి బడుగు,బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.ఈ మహనీయుని విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ శాఖ వెంటనే అనుమతులు మంజూరు చేసి,కాకా ఆశయాలను సజీవంగా ఉంచాల్సిన అవసరం ఉందని వారు ఉద్ఘాటించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు బొంకూరు కైలాసం,గౌడ సంఘం అధ్యక్షులు బాలసాని సతీష్ గౌడ్, బోడగుంట సంతోష్,అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు ఆరేపల్లి రాహుల్, మున్నూరు కాపు సంఘం నాయకులు పైడ తిరుపతి,ఓదెల మండలం మాజీ వార్డు సభ్యులు అల్లం సతీష్,మాల సంఘం జిల్లా అధ్యక్షులు పాఠకుల మహేష్,రెడ్డి సంఘం నాయకులు పత్తి లక్ష్మరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

## మూడో రోజు ఉచిత కంటి పరీక్షలు...




పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 07:**పెద్దపల్లి జిల్లా రంగాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం మూడో రోజులో భాగంగా బుధవారం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి కంటి సమస్యలతో బాధపడుతున్న గ్రామస్థులను శిబిరానికి తీసుకువచ్చి పరీక్షలు చేయించారు. ఈ శిబిరంలో వందమందికి పైగా గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 37 మందికి కంటి పొరలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వారికి సంక్రాంతి పండుగ అనంతరం ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్ తెలిపారు. శస్త్ర చికిత్సల కోసం అవసరమైన ఉచిత రవాణా, భోజన వసతులు కూడా కల్పిస్తామని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.శిబిరం ముగిసిన అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టి పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్, ఉపసర్పంచ్ కొండ శ్రావణ్, పంచాయతీ సెక్రటరీ గుమ్మడి సదయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ. సమద్, అధ్యాపకురాలు ఆమని తదితరులు పాల్గొన్నారు. సామాజిక సేవలో భాగంగా విద్యార్థులు చూపుతున్న చైతన్యం ఆదర్శప్రాయమని గ్రామస్థులు ప్రశంసించారు.

## పెద్దపల్లి జిల్లాలో ఇంటర్ డిస్ట్రిక్ట్ చదరంగం పోటీలు...

పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 07:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో ఈ నెల 11-01-2026 (ఆదివారం) రోజున ఇంటర్ డిస్ట్రిక్ట్ చదరంగం పోటీలు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్షులు గడ్డాల శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో, బొబ్బిలి శ్యామ్ పటేల్, బొబ్బిలి శ్రీనివాస్ పటేల్‌ల సారథ్యంలో వారి తండ్రి క్రీ.శే. బొబ్బిలి రాజేంద్రప్రసాద్ స్మారకార్థం ఈ పోటీలు జరగనున్నాయని ఆయన వెల్లడించారు. జిల్లా స్థాయిలో ప్రతిభావంతులైన చదరంగ క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆదివారం ఉదయం 9 గంటలకు గాయత్రి విద్యానికేతన్, అమర్ నగర్, పెద్దపల్లి వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.ఈ పోటీల్లో విజేతలకు మొత్తం 8 నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా రూ.1500/- కాగా, ఎనిమిదవ బహుమతిగా రూ.200/- వరకు నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఖ-9, ఖ-11, ఖ-15 విభాగాల క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు వెల్లడించారు.పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు తమ చెస్ బోర్డులు, పావులు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కూడా కల్పించనున్నట్లు తెలిపారు.ఇతర వివరాల కోసం జీ. శ్రీనివాస్ (సెల్: 9515342207),. దేవేందర్ గౌడ్ (సెల్: 9989198432) మరియు సూరజ్ సింగ్ (సెల్: 8096659481)లను సంప్రదించాలని జిల్లా చదరంగ సమాఖ్య సూచించింది.

## గోవింద క్షత్రానికి 20 తులాల వెండి ఆభరణాల విరాళం...



నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 07:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయం (గోవింద క్షత్రం)కు ధనుర్మాసం సందర్భంగా 20 తులాల వెండి ఆభరణాలు అందజేశారు. నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన బైసాని సత్యనారాయణ, రమాదేవి దంపతులు ఈ వెండి ఆభరణాలను బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు తెలిపారు.ఆలయంలో నిత్యం పూజలు అందుకుంటున్న శ్రీ సీతారాములు, లక్ష్మణుడు, హనుమంతుడు, అలాగే ఉత్సవ విగ్రహాల కోసం ప్రత్యేకంగా 20 తులాల వెండి కిరీటాలు తయారు చేయించి భక్తి శ్రద్ధలతో సమర్పించినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ వెండి కిరీటాలను స్వామివారి సేవలో వినియోగిస్తున్నట్లు తెలిపారు.దాతలైన బైసాని సత్యనారాయణ, రమాదేవి దంపతులపై స్వామి, అమ్మవార్ల కృపాకటాక్షలు ఎల్లవేళలా ఉండాలని వేద ఆశీర్వచనం చేసి, ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ధనుర్మాసంలో భక్తులు చేస్తున్న సేవలు ఆలయ మహిమను మరింత పెంచుతున్నాయని ఆలయ అర్చకులు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సి. రమణ కుమార్, ప్రశాంత్ రెడ్డి, సుధీర్, గాజుల సురేష్, దయాకర్ రెడ్డి, దశరథం, ప్రసాద్‌లతో పాటు పలువురు భక్తులు, మహిళలు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తుల నామస్మరణలు, భజనలతో పావనంగా మారాయి.



## 60 దుప్పట్లు చిల్డ్రన్ హెూమ్ పిల్లలకు
## పంపిణీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 07:** 60 దుప్పట్లు చిల్డ్రన్ హెూమ్ పిల్లలకు పంపిణీ చేసేందుకు సెర్ఫ్ ఉద్యోగులు అందించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను చాంబర్ లో సెర్ఫ్ ఉద్యోగుల సంక్షమ సంఘం ప్రతినిధులు కలిసి దుప్పట్లు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన సంవత్సర సందర్భంగా జిల్లాలోని చిల్డ్రన్ హెూమ్ లో ఉన్న 60 మంది అనాధ పిల్లలకు గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సెల్ఫ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు దుప్పట్లో కొనుగోలు చేసి అందించడం చాలా అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సెల్ఫ్ ఐపి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం రమేష్, హరిబాబు, కృష్ణ , సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలెంలో వెంకన్న బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల...
### ఈనెల 20 నుంచి 27 వరకు ఉత్సవాలు...
### 23న స్వామివారి కల్యాణం, 25న రథోత్సవం...




నాగర్‌కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 07:** బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన శ్రీ అలెర్మెల్ మంగా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్, కరపత్రికలను బుధవారం దేవాలయ కార్యాలయ ఆవరణలో ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి, కార్య నిర్వహణాధికారి సీహెచ్ రంగారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాలెం వెంకన్న బ్రహ్మోత్సవాలు ఈనెల 20 నుంచి 27 వరకు ప్రత్యేక వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 20న ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. 21న పాలెం పూర్వ విద్యార్థుల సమితి ఆధ్వర్యంలో మండల స్థాయి భాగవత పోటీలు, ఆలయంలో ప్రత్యేక హెూమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 22న మండల స్థాయి సుప్రభాత పోటీలు, గరుడ వాహన సేవ, ఎదుర్కోలు, ప్రత్యేక హెూమ పూజలు ఉంటాయని వెల్లడించారు.ఈనెల 23న శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. 24న వెంకటేశ్వర స్వామి భజన మండలి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి భజన పోటీలు, ప్రత్యేక పూజలు, హెూమాలు జరుగనున్నాయి. 25న ఆదివారం రథసప్తమి సందర్భంగా స్వామివారి రథోత్సవం (తేరు ఊరేగింపు) నిర్వహించనున్నట్లు తెలిపారు. 26న సోమవారం ఉద్దాల మహెూత్సవం, పండితులకు సన్మానం, ప్రత్యేక హెూమ పూజలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిఉఅమ్మవార్ల కృపా కటాక్షలు పొందాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనాసీ రామకృష్ణ, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు పి. శ్రీనివాస్ గౌడ్, మాజీ ధర్మకర్తలు గాడి సురేందర్, గంధం వెంకటేష్, ఆలయ పూజారులు రామానుజాచార్యులు, జయంత్, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు కార్యక్రమం...



మంథని/**ఆకాంక్ష జనవరి 07:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రత మహెూత్సవాలు జనవరి 2026 భాగంగా రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదాల నివారణకై ఈరోజు మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ఎగ్లాస్పూర్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేసారు. ప్రమాదాల నివారణపై ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థిని విద్యార్థులకు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు వారు డ్రైవింగ్ చేయవద్దని, రాష్ డ్రైవింగ్ చేయవద్దని, హెల్మెట్ ధరించాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, సీట్ బెల్ట్ ధరించాలని, అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే వీడియోలు తీయకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకు వెళ్తే బ్రతికే అవకాశం ఉంటుందని తెలంగాణలో ప్రతిరోజు 20 ప్రమాదాలు జరిగి చనిపోతున్నారని చాలామంది ప్రమాదాల ద్వారా అంగవైకల్యం అలుగుతుందని అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి విద్యార్థుల చేత సమిష్టిగా అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిఖిల్ రెడ్డి , పిఇటి రవి , కళాశాల ప్రిన్సిపల్ హెడ్మాస్టర్లు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం శారీరకఉమానసిక వికాసం...



నాగర్ కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 07:** రిపబ్లిక్ డే ఉత్సవాల సందర్భంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ ఒకేషనల్ కళాశాలలో విద్యార్థి, విద్యార్థినుల కోసం క్రీడా పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పాలెం గ్రామ సర్పంచ్ రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎస్.వి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటానామిక్) ప్రధానాచార్యులు డాక్టర్ రాములు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన పాలెం గ్రామ సర్పంచ్ రామకృష్ణ క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దారుడ్యాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. అలాగే విద్యార్థుల్లో పోటీ తత్వం, సహెూదర భావం పెరిగి, మానసిక స్థైర్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.క్రీడా పోటీలలో కోకో, కబడ్డీ, షాట్‌పుట్, జావలిన్ త్రో, డిస్కస్ త్రో, క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి వివిధ విభాగాల్లో ఉత్సాహంగా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు వి. మదన్మోహన్ రెడ్డి, అధ్యాపక సిబ్బంది మహ్మద్ గౌస్, శ్వెంకటయ్య, గుంటిగోపి, పద్మజ, వినోద్, ప్రవీణ్, జానయ్య పాల్గొన్నారు. అలాగే అధ్యాపకేతర సిబ్బంది రామ్మోహన్, విజయలక్ష్మి, ఆఫీస్ సబార్డినేట్స్ బాలమ్మ, సాయిలు, రాజు క్రీడల నిర్వహణలో చురుకుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. కళాశాల ప్రాంగణమంతా క్రీడా ఉత్సాహంతో కిటకిటలాడింది.

## మధ్యవర్తిత్వం న్యాయ వ్యవస్థకు ఒక బలమైన ప్రత్యామ్నాయం...
### ప్రజలకు త్వరిత, స్నేహపూర్వక న్యాయం అందించే సాధనంగా నిలుస్తోంది...
### జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత




పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 07:** న్యాయ వ్యవస్థలో కేసుల భారం రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించేందుకు మధ్యవర్తిత్వం (మిడియేషన్) అత్యంత ప్రభావవంతమైన మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు భవనంలో బుధవారం "న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వం ఉ మిడియేటర్ పాత్ర" అనే అంశంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కోర్టుల్లో కేసుల సంఖ్య అధికమవుతున్న కారణంగా న్యాయం పొందేందుకు ప్రజలు ఎక్కువ కాలం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారంగా మధ్యవర్తిత్వం ప్రాధాన్యం సంతరించుకుంటోందని తెలిపారు. వివాదంలో ఉన్న పక్షల మధ్య తటస్థ వ్యక్తి సహకారంతో స్నేహపూర్వకంగా పరిష్కారం సాధించడమే మధ్యవర్తిత్వ లక్ష్యమని, ఇందులో కోర్టు తీర్పును విధించకుండా పక్షల పరస్పర అంగీకారంతో సమస్యకు ముగింపు పలుకుతారని వివరించారు. దీనివల్ల ఇరుపక్షల మధ్య సంబంధాలు చెడిపోకుండా వివాదానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.భారత న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వానికి ప్రత్యేక స్థానం ఉందని, సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు,వాణిజ్య వివాదాలు వంటి అనేక అంశాల్లో ఇది విజయవంతంగా అమలవుతోందని తెలిపారు. కోర్టులు కూడా అనేక సందర్భాల్లో కేసులను మధ్యవర్తిత్వానికి పంపిస్తూ త్వరిత న్యాయం అందించేందుకు ప్రోత్సహిస్తున్నాయని చెప్పారు. దీని ద్వారా కోర్టులపై ఉన్న భారం గణనీయంగా తగ్గుతుందని స్పష్టం చేశారు.మధ్యవర్తిత్వ ప్రధాన ప్రయోజనం సమయం, ఖర్చు ఆదా కావడమేనని పేర్కొన్నారు.దీర్ఘకాలిక విచారణలు, న్యాయ వాదుల ఖర్చులు తగ్గడమే కాకుండా, గోప్యతను కాపాడే విధానం కావడం వల్ల వ్యక్తిగత విషయాలు బహిర్గతం కావని అన్నారు. ముఖ్యంగా కుటుంబ వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వం ఎంతో ఉపయోగకరమని, స్నేహపూర్వక వాతావరణంలో సమస్యలు పరిష్కారమవుతాయని వివరించారు.అయితే మధ్యవర్తిత్వం విజయవంతం కావాలంటే పక్షల మధ్య సహకారం, పరస్పర గౌరవం అత్యంత అవసరమని కుంచాల సునీత స్పష్టం చేశారు. ప్రజల్లో ఈ విధానంపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని, న్యాయవాదులు, న్యాయమూర్తులు, ప్రభుత్వం సమన్వయంతో మధ్యవర్తిత్వ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మధ్య వర్తిత్వం న్యాయ వ్యవస్థకు ఒక బలమైన ప్రత్యామ్నాయ వివాద పరిష్కార మార్గమని, ఇది కోర్టుల భారం తగ్గించడమే కాకుండా ప్రజలకు త్వరిత, స్నేహపూర్వక న్యాయం అందించే సాధనంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి కే. స్వప్నరాణి, సీనియర్ సివిల్ జడ్జి వి. భవాని, జూనియర్ సివిల్ జడ్జి యెన్. మంజుల, న్యాయవాదులు, కక్షదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల రుణాల రీకవరి పై ప్రత్యేక దృష్టి సారించాలి...
### మహిళా సంఘాల రుణాలు డిఫాల్ట్ కాకుండా చర్యలు...
### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎన్.పి.ఏ కాకుండా జాగ్రత్తలు పాటించాలి...
### అలాట్ మెంట్ కు మించి రైస్ మిల్లులకు ధాన్యం తరలించ వద్దు..
### సెర్ఫ్ కార్యకలాపాల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్...

పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 07:** మహిళా సంఘాల రుణాల రీకవరి పై ప్రత్యేక దృష్టి సారించి ఫిబ్రవరి 15 నాటికి పెండింగ్ రుణాల రీకవరి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెర్ఫ్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ లక్ష్యంలో 90 శాతం పూర్తి చేశామని తెలిపారు.ధర్మారం, ఎలిగేడు ముత్తారం , శ్రీరాంపూర్ లో రుణాల పంపిణీ తక్కువగా ఉందని, ఆ మండలాల్లో రుణాల పంపిణీ పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు.జిల్లాలోని చాలా మండలాల్లో ఆర్థికంగా రుణ లక్ష్యలను పూర్తి చేసినప్పటికీ, స్వశక్తి మహిళా సంఘాల సంఖ్యలో చేరుకోలేదని, నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం స్వశక్తి మహిళా సంఘాల సంఖ్య తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల్లో అవసరమైన చోట నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి రుణ లక్ష్యలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.మహిళా సంఘాల రుణాల రికవరి ఎక్కడా డిఫాల్ట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళా సంఘాల సోమ్ము ఎక్కడా దుర్వినియోగం చేయవద్దని అన్నారు. జనవరి చివరి నాటికి ఎన్.పి.ఏ మన జిల్లాలో అతి తక్కువ ఉండాలని, 100% రికవరీ వైపు దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రుణాల చెల్లింపులో నిర్లక్ష్యం, అలసత్వం వహించే మహిళా సంఘాల పట్ల రెవెన్యూ రికవరి యాక్ట్ అమలు చేయాలని, అవసరమైతే వారికి సంబంధించిన ఆస్తులు, భూముల వేలం ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి 1100 పైగా లబ్ధిదారులకు మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించినా చాలా మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణం ప్రారంభించడం లేదని కలెక్టర్ తెలిపారు.మండలాల్లో అధికారులు రుణం పంపిణీ చేసిన లబ్ధిదారులను ఫాలో అప్ చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని లేని పక్షంలో సంబంధిత లక్ష రూపాయల రుణ రికవరీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లను రద్దు చేస్తామని, అప్పుడు ఆ రుణాలు ఎన్.పి.ఏ అయ్యే అవకాశం ఉంటుందని, అలా జరగకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ సూచించారు.మహిళా సంఘాల గ్రేడింగ్ సరిగ్గా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి గన్ని బ్యాగుల రికన్సెలేషన్ పూర్తి చేయాలని, మహిళా సంఘాలకు 100% కమీషన్ పూర్తి స్థాయిలో అందేలా చూడాలని అన్నారు. ధాన్యం కేంద్రాల నిర్వాహకులు కొంత మంది అలాట్ మెంట్ కు మించి రైస్ మిల్లులకు ధాన్యం తరలించినట్లు గుర్తించామని, రాబోయే సీజన్ నుంచి ఇటువంటి సంఘటనలు పునరావృతం కావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆర్థిక లావాదేవీల సంబంధించి అన్ని వివరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు రికార్డ్ అప్డేట్ చేయాలని అన్నారు.వి.ఓ.వి భవనాల నిర్మాణానికి గ్రామ పంచాయతీ తీర్మానంతో ప్రతిపాదనలు జనవరి 26 నాటికి పంపాలని అన్నారు.వీ-హబ్ ను వచ్చే వారం ప్రారంభించే అవకాశం ఉందని, ఆసక్తి గల మహిళలకు అవసరమైన శిక్షణ అందించేందుకు రిజిస్టర్ చేయాలని, వీరు రెగ్యులర్ గా శిక్షణ తీసుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా పకడ్బందీగా చేపట్టాలి....
### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్....




నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 07:** మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారీని పకడ్బందీగా చేపట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, అధికారులతో కలిసి మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించిన రెండో సాధారణ ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణ, ఇతర అనుబంధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవ సహాయం, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని దశలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలను ఈ సందర్భంగా సమీక్షంచారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడుతూ జిల్లాలోని మూడు మున్సిపాలిటీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను వార్డుల వారీగా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన తేదీల ప్రకారం ఎలక్ట్రోరల్ జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలు సిద్ధం చేసి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తుది ఓటర్ల జాబితాను ఖరారు చేయాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల గుర్తింపు,ఓటర్ల జాబితా తయారీ, ఎన్నికల సిబ్బందికి శిక్షణ వంటి అంశాలపై కలెక్టర్ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మున్సిపాలిటీల్లో పోలింగ్ కేంద్రాలతో పాటు ఓట్ల లెక్కింపు కేంద్రాలను ముందుగానే గుర్తించి, అవసరమైన మౌలిక వసతులు సమకూర్చాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు ఓటర్లకు సులభంగా చేరుకునే విధంగా ఉండాలని, గుర్తింపు ప్రక్రియ సమర్థవంతంగా సాగాలని ఆయన సూచించారు.వార్డుల విభజన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఓటర్ల జాబితా తయారీ, రిజర్వేషన్ విధానం తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ కులంకషంగా చర్చించారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ ప్రక్రియ, పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం అమలు చేయాలని, ముందస్తు ప్రణాళికతో పనిచేసి ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎన్నికల రిజర్వేషన్లను నిబంధనల ప్రకారం ఖరారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. మున్సిపాలిటీల వార్డుల వారీగా వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని, ఓటర్ల జాబితాను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా రూపొందించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, విశ్వసనీయతకు పెద్దపీట వేయాలని ఆయన పేర్కొన్నారు.

## కేజీబీవీ ప్రత్యేకాధికారులకు సాధికారత శిక్షణ ప్రారంభం...



నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 07:** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ) నిర్వహణలో ప్రత్యేకాధికారుల పాత్ర అత్యంత కీలకమని రాష్ట్ర జెండర్ ఈ-కోఆర్డినేటర్ డాక్టర్ హెచ్. శిరీష స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు చెందిన కేజీబీవీ ప్రత్యేకాధికారుల సామర్థ్యాభివృద్ధి లక్ష్యంగా జాతీయ విద్యా ప్రణాళిక మరియు పరిపాలనా సంస్థ (నీపాఉచీ×జుూూ) ఆధ్వర్యంలో ఐదు రోజుల రెసిడెన్షియల్ శిక్షణ తరగతులు బుధవారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర బాలిక సమగ్ర అభివృద్ధి అధికారి డాక్టర్ హెచ్. శిరీష, నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) రమేష్ కుమార్, జి సి డి ఓ శోభారాణి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ హెచ్. శిరీష మాట్లాడుతూ, సమగ్ర శిక్ష పథకం కింద పనిచేస్తున్న కేజీబీవీలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక భూమిక పోషిస్తున్నాయని అన్నారు. కేజీబీవీల నిర్వహణ, విద్యా ప్రమాణాల అమలు, విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ,పరిశుభ్రత, వసతి గృహాల నిర్వహణ వంటి అంశాల్లో ప్రత్యేకాధికారుల నైపుణ్యాలను మరింత బలోపేతం చేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.నేటి నుంచి ఐదు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ శిక్షణ తరగతులు కొనసాగనున్నాయని, ఇందులో నేర్చుకున్న అంశాలను కేజీబీవీల్లో అమలు చేసి విద్యార్థుల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని ఆమె సూచించారు. అనుభవాల పంచకం, సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాల అవగాహన, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలు ఈ శిక్షణలో భాగమని చెప్పారు. ఈ కార్యక్రమం బాలికల విద్యా ప్రగతి, సాధికారతకు దోహదపడటమే కాకుండా కేజీబీవీల నిర్వహణలో నాణ్యత, పారదర్శకతను పెంపొందిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ, కస్తూర్బా బాలికల విద్యాభివృద్ధితో పాటు వారి ఆరోగ్యం, సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకునేలా ఆధునిక పద్ధతులను అవలంబించుకోవాలని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని కేజీబీవీల్లో అమలు చేసి సంస్థల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రత్యేకాధికారులు కృషి చేయాలని సూచించారు. శిక్షణ ద్వారా విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, వసతి నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ జెండర్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, జి సి డి ఓ శోభారాణి, వనపర్తి జిసిడిఓ శుభలక్ష్మి, నాగర్‌కర్నూల్ ఎంఈఓ భాస్కర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు సూర్య చైతన్య, సూర్యాపేట జిసిడిఓ పూల్లమ్మ, సిద్ధిపేట జిసిడిఓ నర్మద, పద్మా, సూర్య కల, సీఎంఓ బరపటి వెంకటయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా నిలిచిన
# విద్యార్థులకు ఘనంగా సత్కారం...



మంథని/**ఆకాంక్ష జనవరి 07:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ సంబురాలు ఇటీవల కరీంనగర్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ద్వితీయ స్థానం పొంది విజేతలుగా నిలిచిన మంథని గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు విక్రాంత్, మనిచరణ్, శుశ్రుతి లను జన విజ్ఞాన వేదిక పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు సుమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో చెకుముకి పెద్దపల్లి జిల్లా నిర్వహణ కమిటీ కన్వీనర్ లక్ష్మణ్, కమిటీ జిల్లా బాద్యులు దానియల్, కాను గంటి శ్రీనివాస్ పాల్గొని, మాట్లాడుతూ విద్యార్థి దశలో శాస్రియ దృక్పధం ఏర్పారుచుకొని అవగాహనా తో కూడిన అభ్యాసం చెకుముకి పరీక్షలు నెరవేరుస్తాయి అని అన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి లో విజేత లు గా నిలిచి స్కూల్ కి, జిల్లా కు మంచి పేరు తీసుకురావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో గైడ్ టీచర్స్ శ్రీకాంత్, శంకర్, ఉపాధ్యాయులు భరత్ రెడ్డి, శ్రీనివాస్, కుమార్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదింటి సొంతింటి కలే ప్రభుత్వ లక్ష్యం...
## పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్....



రామగిరి/**ఆకాంక్ష జనవరి 07:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షమమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతూ గృహరహితులకు సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి భద్రతతో కూడిన నివాసం కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ఐటీ ఉ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాలను సర్పంచ్ చిందం మహేష్ బుధవారం నాలుగు మంది లబ్ధిదారులకు అధికారికంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణంతో పాటు మౌలిక వసతులు కల్పిస్తూ ప్రతి అర్హుడైన కుటుంబానికి న్యాయం చేయడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఆలస్యం లేకుండా ప్రారంభించి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు పొందిన లబ్ధిదారులుగా సిరిమల్లె లక్ష్మి, సిద్ధం స్వర్ణలత, ఇజ్జగిరి భూమక్క, ఏరావేనా లక్ష్మలు ఉన్నారు. తమకు సొంత ఇంటి కల నెరవేరుతుండటంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పన్నూర్ గ్రామ కార్యదర్శి బుక్కే ప్రేమలత, వార్డు సభ్యులు, ఏఎంసీ డైరెక్టర్లు, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ సంక్షమ కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# తపస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ...




నాగర్‌కర్నూల్ టౌన్**ఆకాంక్ష జనవరి 07:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను బిజినపల్లి మండల వనరుల కేంద్రం (ఎంఆర్సీ) వద్ద ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి రఘునందన్ శర్మ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రఘునందన్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా ఉపాధ్యాయులు సమిష్టిగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తపస్ అధ్యక్షులు శ్రీ రాజారెడ్డి గమాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ, అదే సమయంలో తమకు లభించాల్సిన న్యాయమైన హక్కులను సాధించుకునేందుకు సంఘటితంగా కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షమమే లక్ష్యంగా తపస్ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తపస్ అధ్యక్షులు శ్రీ హరికృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి హరీష్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, నిరంజన్, మహిళా కార్యదర్శి శ్రీమతి యశోద, శ్రీమతి భాగ్యలక్ష్మి, మండల కార్యదర్శులు మహేష్ బాబు, వెంకటేష్, రామకృష్ణ, అశోక్, కుమార్ శ్రీను, రాధాకృష్ణతో పాటు ఎంఆర్సీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## కాచాపూర్‌లో 2 మెగావాట్ల
# సోలార్ ప్లాంట్‌కు భూ సేకరణ ప్రారంభం...



పెద్దపల్లి/ **ఆకాంక్ష జనవరి 07:** పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో రెండు మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు దిశగా కీలక అడుగు పడింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి కాచాపూర్ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ విధానాల్లో భాగంగా పునరుత్పాదక శక్తి వనరుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే కాచాపూర్ గ్రామంలో రెండు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని, దీనికి అవసరమైన భూసేకరణను పారదర్శకంగా, గ్రామస్తుల సమ్మతితో చేపడుతున్నట్లు వివరించారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రాంతానికి విద్యుత్ సరఫరా మరింత బలోపేతం అవుతుందని, భవిష్యత్తులో విద్యుత్ కొరత సమస్యలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన సాంకేతిక, నిర్మాణ అంశాలను ప్రాజెక్టు డైరెక్టర్ మీ. మోహన్ రావు గ్రామస్తులకు వివరించారు. భూసేకరణ విధానం, ప్లాంట్ నిర్మాణ దశలు, పనులు పూర్తయ్యే కాలపరిమితి వంటి అంశాలపై స్పష్టత ఇచ్చారు. గ్రామాభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని, పర్యావరణానికి హాని లేకుండా స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ పెద్దపల్లి ఎస్.ఈ గంగాధర్, డిఈఈ రాజ బ్రహ్మాచారి, సివిల్ ఈ.ఈ శ్రీనివాస్, ధర్మారం ఏడిఈ విజయ్ గోపాల్ సింగ్, కన్స్ట్రక్షన్ ఏడిఈ సత్యనారాయణ, జూలపల్లి ఏఈ హరీష్, జూలపల్లి ఎమ్మార్వో వనజ తదితర అధికారులు పాల్గొన్నారు. గ్రామస్తులు కూడా సమావేశానికి హాజరై తమ సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు గ్రామస్తుల అభిప్రాయాలను వినిపించుకుని సహకారం అందించాలని కోరారు. కాచాపూర్ గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా పచ్చని విద్యుత్ ఉత్పత్తి పెరగడమే కాకుండా, స్థానికంగా అభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.ం

# బీసీలకు చట్టబద్ధమైన సబ్ ప్లాన్ అమలు చేయాలి...

## నిధుల మళ్లింపు ఆపి జనాభా ప్రకారం బడ్జెట్ కేటాయించాలి...
## తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్



పెద్దపల్లి టౌన్/**ఆకాంక్ష జనవరి 07:** తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల (బీసీలు) సమగ్ర అభివృద్ధి కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లానును తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేసింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు కాసిపేట ఉదయ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు పార్టీ నేతలు స్పష్టం చేశారు. సామాజిక న్యాయం కేవలం నినాదాలతో సాధ్యం కాదని, చట్టబద్ధమైన నిధుల కేటాయింపుతోనే నిజమైన మార్పు వస్తుందని పార్టీ పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత వరుస ప్రభుత్వాలు బీసీల కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించినప్పటికీ, వాటిని పూర్తి స్థాయిలో ఖర్చు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించాయని ఆరోపించింది. ఈ సందర్భంగా పార్టీ గణాంకాలతో కూడిన వివరాలను విడుదల చేసింది. 2014 నుంచి 2021 వరకు ఏ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనూ బీసీలకు కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు కాలేదని వెల్లడించింది. ముఖ్యంగా 2014ఉ15లో 74 శాతం, 2015ఉ16లో 78 శాతం వరకు నిధులు ఖర్చు కాకుండానే మిగిలిపోయాయని పేర్కొంది. ఫలితంగా వేల కోట్ల రూపాయలు బీసీల సంక్షమానికి నోచుకోకుండా మిగులు బడ్జెట్‌గా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఐదు ప్రధాన డిమాండ్లను ఉంచింది. రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా కనీసం 50 శాతానికి పైగా నిధులు కేటాయించాలని, బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించి నిధులు లాప్స్ కాకుండా పూర్తిగా బీసీలకే వినియోగించే విధానం తీసుకురావాలని డిమాండ్ చేసింది. అలాగే ప్రతి మండలంలో బీసీ విద్యార్థుల కోసం బహుజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని, విదేశీ విద్యానిధి పథకాన్ని మరింత సరళతరం చేయాలని కోరింది. నిరుద్యోగ బీసీ యువతకు, కులవృత్తుల వారికి ఎలాంటి షరతులు లేకుండా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా బీసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై నివేదికను వెంటనే బహిర్గతం చేయాలని పార్టీ విజ్ఞప్తి చేసింది. బీసీల అభివృద్ధిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుండవేన స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు గంగారాం, జిల్లా యువజన అధ్యక్షులు జాషువా, ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్, రమేష్, ఆంజనేయులు, గుంటి అంజిబాబు, ముత్తునూరి పోరుడసారి, రాజయ్యతో పాటు టీఆర్పీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ఐటీఐ విద్యార్థులకు అవగాహన...



పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 07:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగుండం పరిధిలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి ఐటీఐ కాలేజీలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించి, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నియమాలను తెలుసుకుని వాటిని కట్టుబాటుగా పాటిస్తే భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనాల్లో సీటుబెల్ట్ వినియోగం ప్రాణరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రాణనష్టం, అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సూచిక బోర్డుల ప్రాముఖ్యతను వివరించి, వాటిని పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో ఉదాహరణలతో తెలిపారు. జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాదచారుల భద్రత వంటి అంశాలపై కూడా విస్తృతంగా వివరించారు. రోడ్డు భద్రత అనేది ఒక్క వ్యక్తి బాధ్యత మాత్రమే కాదని, కుటుంబం, సమాజం అంతా పాటించాల్సిన నియమమని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. విద్యార్థులు తాము మాత్రమే కాకుండా తమ కుటుంబ సభ్యులు, మిత్రులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రోత్సహించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలను జీవితంలో అమలు చేయడమే నిజమైన అవగాహనగా భావించాలని సూచించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో డీటీఓ రంగారావు, ఏఎంవీఐ మధు, ఎస్ఐ సహదేవ్ సింగ్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమంలో పాల్గొని, ట్రాఫిక్ నియమాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# ఆకలిని ఓర్చుకుంటారొ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు...



రామగిరి**ఆకాంక్ష జనవరి 07:** ఆకలినైనా భరిస్తాం కానీ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు స్పష్టం చేశారు. రజకుల ఆరాధ్య దైవమైన మడేలేశ్వర స్వామి ఆలయాన్ని కూల్చిన దుర్మార్గులను కఠినంగా శిక్షించి రజకుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని, లేనిపక్షంలో ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. రామగిరి మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీలో రజకుల కులదైవమైన మడేలేశ్వర స్వామి ఆలయాన్ని గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా రామగిరి మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ హద్దుల్లో సర్వే నెంబర్ 177లో 8 గుంటల ప్రభుత్వ భూమిని అప్పటి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు చొరవతో రజకులకు కేటాయించారని తెలిపారు. ఆ స్థలంలో ప్రభుత్వ నిధులతో దోబీఘాటు నిర్మించి రజకులకు అప్పగించడంతో అప్పటినుంచి రజకులు సాంప్రదాయబద్ధంగా కులవృత్తి చేసుకుంటూ, తమ కులదైవమైన మడేలేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించుకొని పూజలు నిర్వహిస్తూ ప్రతి ఏట ఉత్సవాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇదే స్థలంలో 2021లో కూడా కొంతమంది దుండగులు ఆలయ నిర్మాణాన్ని కూల్చివేయగా అప్పట్లో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని గుర్తుచేశారు. తాజాగా మళ్లీ అదే స్థలంలో ఉన్న ఆలయాన్ని కూల్చివేయడం వెనుక దురాక్రమార్కుల భూకబ్జా కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తూ బుధవారం రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు జిల్లా కలెక్టర్, స్థానిక తహసిల్దార్‌లకు కూడా వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షుడు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ, రజకుల కులదైవమైన మడేలేశ్వర స్వామి ఆలయ ప్రాంగణాన్ని కబ్జా చేయాలనే ఉద్దేశంతో దుర్మార్గులు చేసిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బలహీనులమని భావించి అణచి వేయాలని చూస్తే బరితెగించి బరి గీసి పోరాడతామని హెచ్చరించారు. ఆలయాన్ని కూల్చిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, రజకుల భూమిని రజకులకే కేటాయించేలా ప్రభుత్వ అధికారులు స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల రజక సంఘం అధ్యక్షులు దర్మల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, రజక విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బండి రంజిత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పున్నం మణితేజ, సెంటినరీ కాలనీ అధ్యక్షులు పున్నం సమ్మయ్య, జిల్లా నాయకులు రాయమల్లు, బండి మొండయ్య, జంగపెల్లి రవి, చెలికట్ల మల్లేష్, కొదూరుపాక బీమయ్య, ఉల్లెంగుల రాజయ్య, దురిశెట్టి రవి, కొల్లూరి రాములు, ఐలయ్య, కొత్తపల్లి సంపత్, మిన్నాపురం ఓదెలు, పెనుగొండ రాజకుమార్, ముస్కె రాజబాబు, అలువాల రాజు, మహిళా నాయకురాలు బండి స్వరూప, పున్నం పద్మ, కొత్తపల్లి స్వరూప, ఉల్లెంగుల కొమురమ్మ, దురిశెట్టి శోభ, మిన్నాపురం రాధ, చెలికట్ల రూప తదితరులు పాల్గొన్నారు.

# రంగాపూర్‌లో అర్ధరాత్రి మట్టి మాఫియా ఆగడాలు..
## గ్రామస్థులపై దాడికి యత్నం...




పెద్దపల్లిటౌన్/**ఆకాంక్ష జనవరి 07:** రంగాపూర్ గ్రామంలో అర్ధరాత్రి వేళ అక్రమంగా మట్టిని తరలించడానికి ప్రయత్నించిన ముఠా, గ్రామస్థుల అడ్డంకులను ఎదుర్కొని, వారిపై దాడికి దిగిన ఘటన ప్రజల్లో భయభ్రాంతిని కలిగించింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, గత కొన్ని రోజులుగా అనుమతులు లేకుండా, నెంబర్ ప్లేట్లు లేని 7 ట్రాక్టర్లు, ఒక జేసీబీ (జీజడీ) వాహనం సాయంతో రాత్రి వేళల్లో మట్టిని రంగాపూర్ నుండి గొల్లపెల్లి గ్రామానికి తరలిస్తున్నట్లు గుర్తించారు. గత రాత్రి కూడా మట్టిని తరలిస్తుండగా, గ్రామస్థులు ఆగి "రాత్రి వేళ ఎందుకు తరలిస్తున్నారు?" అని ప్రశ్నించగా, ఎల్కలపెల్లి ప్రాంతానికి చెందిన జేసీబీ ఓనర్ మాషణవేణి అరవింద్ మరియు ఒక ఉపసర్పంచ్ గ్రామస్తులపై రాడ్లతో దాడికి ప్రయత్నించారు. "జేసీబీతో తొక్కిస్తాం" అని బెదిరిస్తూ, గ్రామస్థుల భయం పెంచిన ఘటన స్థానిక జనాల్లో ఆగ్రహాన్ని రేత్తించింది. అయితే, గ్రామస్థులు అధిక సంఖ్యలో సమీకరించిన కారణంగా నిందితులు భయపడి, తమ వాహనాలను అక్కడే వదిలి పరారయ్యారు. ఈ సంఘటనతో గ్రామంలో భయభ్రాంతులు నెలకొన్నాయి. గ్రామస్థులు ఈ ఘటనపై తక్షణమే అధికారుల స్పందన కోరుతూ, అక్రమ మట్టి రవాణాను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల సంక్షమానికి
# ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..
### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్...



ఓదెల/**ఆకాంక్ష జనవరి 07:** తెలంగాణ ఉద్యమకారుల సంక్షమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ అన్నారు. ఓదెల మండల కేంద్రంలో ఆయన పర్యటించిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్యయాదవ్‌తో పాటు మండల ఉద్యమకారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గౌరవిస్తూ వారి సంక్షమానికి స్పష్టమైన విధానాలు అమలు చేయాలని కోరారు. ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించి తగిన పరిష్కార చర్యలు తీసుకుంటుందన్న పూర్తి విశ్వాసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉందని తెలిపారు. అలాగే తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్యమకారుల సంక్షమం కోసం చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ కారులకు గుర్తింపు, భద్రత, సంక్షమ పథకాలు అందేలా ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కందుల సదాశివ, సురేందర్ రెడ్డి, పల్కల కర్ణాకర్ రెడ్డి, అల్లువెళ్లి రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, అనుకురి పురుషోత్తమ రెడ్డి, పల్కల సాగర్ రెడ్డి, నర్సింహారెడ్డి, కొమాల్ రెడ్డి, ఉప్పుల సదయ్య, నల్లగోని వీరయ్య, కొత్తిరెడ్డి మల్లారెడ్డి, దండం కృష్ణారెడ్డి, తొట్ల రాములు, మాట్ల రాజయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలలో కేజీ వీల్స్ ట్రాక్టర్లపై నిషేధం...
## రోడ్లపై ఇనుప చక్రాల ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు...
### ఉ ఓదెల తహసీల్దార్ ధీరజ్ కుమార్...



ఓదెల/**ఆకాంక్ష జనవరి 07:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల పరిధిలో రోడ్లపై కేజీ వీల్స్ (ఇనుప చక్రాలు) కలిగిన ట్రాక్టర్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించినట్లు ఓదెల తహసీల్దార్ ధీరజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లు రహదారులపై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా దెబ్బతిని, గుంతలు ఏర్పడి ప్రమాదాలకు దారి తీస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని రకాల రహదారులపై కేజీ వీల్స్ ట్రాక్టర్ల వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిషేధించినట్లు తహసీల్దార్ స్పష్టం చేశారు. నిషేధాన్ని అతిక్రమించి రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్లతో ప్రయాణిస్తూ పట్టుబడితే మొదటిసారి రూ.5,000 జరిమానా, రెండవసారి రూ.10,000 జరిమానా విధించనున్నట్లు తెలిపారు. మూడవసారి పట్టుబడితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని, రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్లు కనిపిస్తే వెంటనే జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక మండల ప్రభుత్వ యంత్రాంగం అధికారులను ఆదేశించినట్లు తహసీల్దార్ ధీరజ్ కుమార్ తెలిపారు. రహదారుల భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ం

## మెదక్ జిల్లాలో మెడికల్
# అసోసియేషన్ భవనానికి భూమి పూజ...



మెదక్/ **ఆకాంక్ష జనవరి 07:** మెదక్ జిల్లా కేంద్రంలో మెడికల్ అసోసియేషన్‌కు కేటాయించిన స్థలంలో నూతన భవన నిర్మాణానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు భూమి పూజ నిర్వహించారు. వైద్యుల సమిష్టి కృషికి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైద్య సేవలను మరింత వ్యవస్థబద్ధంగా ప్రజలకు చేరవేయాలంటే ఇలాంటి మౌలిక సదుపాయాలు అవసరమని తెలిపారు. మెడికల్ అసోసియేషన్ భవనం నిర్మాణంతో వైద్యుల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ప్రజారోగ్యంపై అవగాహన సదస్సులు నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజాప్రతినిధుల సహకారంతో భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, గంగాధర్, అశోక్, పరశురాం తదితర నాయకులు, మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మెడికల్ అసోసియేషన్ అభివృద్ధికి భవిష్యత్తులోనూ సహకారం అందించాలని వారు కోరారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి
## ఫిబ్రవరి 5న 'మార్చ్ టు పార్లమెంట్' ధర్నా....



నాగకర్నూల్/**ఆకాంక్ష జనవరి 07:** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న కీలక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న ఢిల్లీలో మార్చ్ టు పార్లమెంట్ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) అసోసియేట్ అధ్యక్షుడు వద్దే హనుమంత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి బుధవారం అమ్రాబాద్, పదర మండలాల్లోని వివిధ పాఠశాలలను ఆయన నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీధర్ రావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హక్కులు, భవిష్యత్ భద్రతకు సంబంధించిన అంశాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆగస్టు 2010కు ముందు నియామకమై ఇప్పటికీ సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల విలీన ప్రక్రియ విద్యా వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగిస్తోందని, దీనిని తక్షణమే నిలిపివేయాలని ఎస్టీయూ నాయకులు స్పష్టం చేశారు. బోధన తప్ప ఇతర శాఖాపరమైన, అనవసర పనులతో ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టడం సరికాదని, ఉపాధ్యాయులను పూర్తిగా బోధనా కార్యక్రమాలకే పరిమితం చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నది తమ ప్రధాన డిమాండ్‌గా పేర్కొన్నారు. అమ్రాబాద్, పదర మండలాల అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, యాదమ్మ, మల్లేష్ తదితరులతో కలిసి వంకేశ్వరం స్కూల్ కాంప్లెక్స్‌లో డైరీ, క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఫిబ్రవరి 5న జరగనున్న ఢిల్లీ మార్చ్ టు పార్లమెంట్ ధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## వరంగల్ జిల్లా కేంద్రంలో భర్తపై కత్తితో దాడి బెదిరింపు..
### జువెలరీ షాప్ ముందు హైటెన్షన్...



వరంగల్/**ఆకాంక్ష జనవరి 07:** వరంగల్ నగర నడిబొడ్డున నిత్యం రద్దీగా ఉండే వరంగల్ చౌరస్తాలో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకున్న ఓ ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఓ మహిళ కత్తి చేతబట్టి జువెలరీ షాప్ ముందు హంగామా చేయడంతో ఆ ప్రాంతం ఒక్కసారిగా హైటెన్షన్ వాతావరణంలోకి వెళ్లింది. వివరాల్లోకి వెళ్తే వరంగల్ సిటీ కొత్తవాడకు చెందిన శ్రీకాంత్‌కు, నర్సంపేటకు చెందిన జ్యోత్స్నకు సుమారు 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి వైష్ణవి (10) అనే కుమార్తె ఉంది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా దాంపత్య జీవనంలో విభేదాలు తలెత్తినట్లు సమాచారం. తమ కుమార్తె వైష్ణవి ఆరోగ్య సమస్యల నేపథ్యంలో తనను భర్త పట్టించుకోకుండా వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని జ్యోత్స్న ఆరోపిస్తోంది. ఈ కారణంగానే భర్త తనను దూరం పెట్టాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఇక మరోవైపు జ్యోత్స్న మానసిక స్థితి సరిగా లేదని పేర్కొంటూ శ్రీకాంత్ విడాకుల కోసం కోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం ఈ వ్యవహారం న్యాయస్థానంలో విచారణలో ఉన్నట్లు తెలిసింది. ఈ



క్రమంలో బుధవారం మధ్యాహ్నం తన భర్త వరంగల్ చౌరస్తాలోని ఓ జువెలరీ షాప్ ముందు ఉన్నాడని తెలుసుకున్న జ్యోత్స్న అక్కడికి కత్తితో చేరుకుని భర్తను చంపేస్తానంటూ వెంటాడింది. భయంతో శ్రీకాంత్ సమీపంలోని జువెలరీ షాప్‌లోకి పరుగెత్తి దాక్కొన్నాడు. ఈ ఘటనను చూసిన స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని జ్యోత్స్నతో పాటు ఆమె మామ లింగమూర్తిని అదుపులోకి తీసుకున్నారు. పెద్ద ప్రమాదం జరగకుండా పోలీసులు సకాలంలో జోక్యం చేసుకోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కుటుంబ కలహాలు ఎలా బహిరంగ హింసకు దారితీస్తున్నాయో చెప్పే ఉదాహరణగా ఈ సంఘటన నిలిచిందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## మద్యం మత్తులో గడ్డి మందు తాగి యువకుడు మృతి...
### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు...



ఓదెల/**ఆకాంక్ష జనవరి 07:** ఓదెల మండలం ఉప్పరపల్లె గ్రామానికి చెందిన యువకుడు మద్యం సేవించిన అనంతరం ఇంట్లో గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారరౌ ఉప్పరపల్లె గ్రామానికి చెందిన బైరి నరేష్ (25) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ వ్యవసాయం కూడా చేసేవాడు. అతనికి తల్లిదండ్రులతో పాటు మరో సోదరుడు ఉన్నాడు. ఈ నెల 5వ తేదీ సోమవారం రోజున నరేష్ ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లి స్నేహితులతో కలిసి మద్యం సేవించాడు. రాత్రి ఆలస్యంగా ఇంటికి చేరుకున్న నరేష్‌ను కుటుంబ సభ్యులు మందలించారు. ముఖ్యంగా ఊరిలో మాటలు వస్తాయని చెప్పడంతో ఆ విషయాన్ని తీవ్రంగా మనసులో పెట్టుకున్నాడు. అదే రోజు రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి మంచంపై పడుకున్నాడు. కొద్దిసేపటికే వాంతులు చేస్తుండటాన్ని గమనించిన కుటుంబ సభ్యులు అతడిని వెంటనే సుల్తానాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం సుమారు 5.33 గంటల సమయంలో నరేష్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి బైరి పెద్ద కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది.

## ఓదెల మండలంలో కంకర రోడ్డు నిర్లక్ష్యం..
### రైతుకు తీవ్ర గాయరౌ గ్రామస్తుల్లో ఉగ్ర ఆవేదన...



ఓదెల /**ఆకాంక్ష జనవరి 07:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామంలో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన కంకర రోడ్డు మరో ప్రమాదానికి కారణమైంది. జీలకుంట గ్రామానికి చెందిన రైతు జునుతుల రవీందర్ రెడ్డి పొత్కపల్లి నుంచి కాల్వ శ్రీరాంపూర్‌కు వెళ్లే మార్గంలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కంకర రోడ్డుపై జారిపడి తీవ్రంగా గాయపడిన ఘటన గ్రామంలో కలకలం రేపింది. ఈ ప్రమాదంలో ఆయన చేయి విరిగినట్లు సమాచారం. సంవత్సరం దాటినా రోడ్డుకు కంకర వేసి వదిలేయడం తప్ప పక్కా నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ మార్గం నిత్యం ప్రమాదాలకు కేరాఫ్‌గా మారిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులు పొలాలకు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు, మహిళలు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. వర్షాకాలంలో రోడ్డు పూర్తిగా జారుడుగా మారి వాహనాలు అదుపు తప్పుతున్నాయని, వేసవిలో ధూళి మబ్బుల వల్ల చూపు తగ్గి ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ రహదారిపై పలుమార్లు ప్రమాదాలు జరిగినా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని వారు విమర్శించారు. ఇకనైనా అధికారులు స్పందించి తక్షణమే పక్కా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు, ప్రయాణికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని, తీవ్ర పరిణామాలకు సిద్ధమని హెచ్చరిస్తున్నారు.

# ప్లేస్ కోసం కుస్తీ ఇషాన్, పంత్, జురెల్?లో ఛాన్స్ ఎవరికి దక్కేనో?

### న్యూజిలాండ్ సిరీస్ కోసం టీమ్?ఇండియా వికెట్ కీపర్ ఎంపికపై ఉత్కంఠ- దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న ధ్రువ్ జురెల్, ఇషాన్ కిషన్- రిషబ్ పంత్ కు పోటీగా మారిన యువ కెరటాలు




న్యూజిలాండ్?తో జరగబోయే వన్డే సిరీస్ కు భారత జట్టు ఎంపిక ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. జట్టులో వికెట్ కీపర్ స్థానం కోసం ముగ్గురు స్టార్ ప్లేయర్స్ మధ్య గట్టి పోటీ నెలకొంది. సీనియర్ ప్లేయర్ రిషబ్ పంత్, యంగ్ డైనమైట్ ఇషాన్ కిషన్, యువ సంచలనం ధ్రువ్ జురెల్, ఈ ముగ్గురూ రేసులో ఉన్నారు. అయితే ఇది కేవలం వికెట్ కీపర్ సమస్య కాదు, జట్టులో ఎవరి రోల్ ఏంటి అనే దానిపైనే సెలెక్షన్ ఆధారపడి ఉంటుంది. ఓపెనర్ కు బ్యాకప్ కావాలా? లేక మిడిల్ ఆర్డర్ లో ఫినిషర్ కావాలా? అనే క్లారిటీ సెలెక్టర్లకు ఉండాలి. ప్రస్తుతం ఈ ముగ్గురి ఫామ్ ను బట్టి చూస్తే, తుది జట్టులో ఎవరికి చోటు దక్కే అవకాశం ఉందో ఓ లుక్కేద్దాం.

### జురెల్ జోరు మామూలుగా లేదు

యువ కెరటం ధ్రువ్ జురెల్ దేశవాళీ క్రికెట్?లో దుమ్మురేపుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఉత్తర ప్రదేశ్ తరఫున ఆడుతున్న జురెల్, తన బ్యాటింగ్ విశ్వరూపాన్ని చూపిస్తున్నాడు. ఆడిన మొదటి మూడు ఇన్నింగ్స్ ల్లోనే ఏకంగా 307 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. బంతిని ఫుట్ బాల్ లా చూస్తూ.. క్రీజులో నిలదొక్కుకోవడం, అవసరమైనప్పుడు గేర్ మార్చి హిట్టింగ్ చేయడం జురెల్ లో కనిపిస్తున్న స్పెషాలిటీ. అయితే వన్డే జట్టులోకి నేరుగా ఎంపికవడానికి ఇది సరిపోతుందా అనేది ప్రశ్న. లిస్ట్ %ూ% క్రికెట్ లో అతనికి ఇంకా పెద్దగా అనుభవం లేదు. భవిష్యత్తు కోసం జురెల్ ను సిద్ధం చేయవచ్చు కానీ, ప్రస్తుతానికి ప్రధాన కీపర్ గా అతను ఇంకా నిరూపించుకోవాల్సింది ఉంది.

### పంత్ రికార్డు బాగున్నా ఫామ్ ఏది?

రిషబ్ పంత్ అంటేనే మ్యాచ్ విన్నర్ అనే పేరుంది. 31 వన్డేల్లో 33.50 సగటుతో 871 పరుగులు చేసిన మంచి ట్రాక్ రికార్డ్ అతని సొంతం. టాలెంట్ పరంగా చూస్తే పంత్?కు ఎవరూ సాటిరారు. కానీ ప్రస్తుత ఫామ్ మాత్రం అతనికి మైనస్?గా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో గుజరాత్?పై చేసిన 70 పరుగులు మినహా మిగతా రెండు ఇన్నింగ్స్ ల్లో పంత్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఒకవైపు పోటీదారులు సెంచరీలతో చెలరేగుతుంటే, పంత్ మాత్రం నిలకడ లేమితో సతమతమవుతున్నాడు. కేవలం గత రికార్డులను చూసి ఎంపిక చేయడం కంటే, ఇప్పుడు ఎవరు టచ్?లో ఉన్నారనేది ముఖ్యం కాబట్టి పంత్ ఈ రేసులో కాస్త వెనుకబడే అవకాశం ఉంది.


### ఇషాన్ కిషన్ ఊచకోత

ప్రస్తుతం ఉన్న ఆప్షన్లలో ఇషాన్ కిషన్ క్లియర్ ఫేవరెట్?గా కనిపిస్తున్నాడు. ఇప్పటికే 27 వన్డేల్లో 42.40 సగటుతో ఏకంగా 933 పరుగులు చేసిన అనుభవం ఇషాన్ సొంతం. ఇందులో ఒక అద్భుతమైన డబుల్ సెంచరీ కూడా ఉంది. ఇక రీసెంట్ ఫామ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటకపై ఆరో నంబర్?లో బ్యాటింగ్?కు వచ్చి కేవలం 39 బంతుల్లోనే 125 పరుగులు బాది రికార్డు సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ టాప్ రన్ స్కోరర్?గా నిలిచాడు. ఇషాన్ ప్రస్తుతం బౌలర్లను ఒక ఆట ఆడుకుంటున్నాడు.

### లెఫ్ట్ హ్యాండర్ అడ్వాంటేజ్

భారత జట్టుకు మిడిల్ ఆర్డర్?లో ఒక లెఫ్ట్ హ్యాండర్ అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో కూడా ఇషాన్ కిషన్?కే ఎక్కువ మార్కులు పడుతున్నాయి. రిషబ్ పంత్ కూడా లెఫ్ట్ హ్యాండరే అయినప్పటికీ, ఇషాన్ కిషన్ గేమ్ టెంపోను మార్చే విధానం అద్భుతం. అతను వార్మ్ అప్ అవ్వడానికి ఎక్కువ బంతులు తీసుకోడు, వచ్చిన వెంటనే అటాక్ మొదలుపెడతాడు. అంతేకాకుండా 6వ స్థానంలో బ్యాటింగ్ చేసి సక్సెస్ అవ్వడం ద్వారా, జట్టుకు అవసరమైన ఫ్లెక్సిబిలిటీని ఇస్తున్నాడు. అంటే ఓపెనర్ గానే కాకుండా ఫినిషర్ గా కూడా తాను పనికొస్తానని నిరూపించుకున్నాడు. ఇక మొత్తంగా చూస్తే ప్రస్తుతం అందరి ఫోకస్ ఇషాన్ కిషన్ వైపే ఉంది. మిడిల్ ఆర్డర్?లో లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కుదిరేలా చూడాలన్నా, వేగంగా ఆడే సత్తా ఉన్నవాళ్లు కావాలన్నా ఇషానే బెస్ట్ ఛాయిస్. జురెల్ అద్భుతమైన ఫామ్?లో ఉన్నప్పటికీ, అతన్ని ట్రావెల్ రిజర్వ్?గా లేదా బ్యాకప్?గా ఉంచే అవకాశం ఉంది. ఇక పంత్ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేసి మళ్లీ గాడిలో పడేవరకు వేచి చూడక తప్పదు. కాబట్టి న్యూజిలాండ్ సిరీస్?కు ఇషాన్ కిషన్?కే వికెట్ కీపర్?గా బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. చూడాలి మరి సెలక్టర్లు ఎలాంటి ట్విస్టులు ఇస్తారో.

# ఆరావళి పర్వత శ్రేణులు.. మన అంతరాత్మకు పరీక్ష



భారతదేశ పర్యావరణ చరిత్రలో ఆరావళి పర్వత శ్రేణులు ఒక అపూర్వమైన సహజ వారసత్వాన్ని కలిగి ఉన్నాయి. ఇవి కేవలం రాళ్ల గుట్టలు కాదు, ఉత్తర భారతదేశ వాతావరణ సమతుల్యతకు వెన్నెముకలు. గుజరాత్ నుంచి ఢిల్లీ సమీపం వరకూ సుమారు 650 కిలోమీటర్ల పొడవునా విస్తరించిన ఈ పర్వతాలు, భూమి మీద అత్యంత పురాతన పర్వత శ్రేణుల్లో ఒకటిగా భూగోళ శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు. సుమారు 250 కోట్ల సంవత్సరాల చరిత్రను మోస్తున్న ఆరావళులు, నేడు మన నిర్లక్ష్యానికి బలై క్రమంగా కనుమరుగవుతున్నాయి.

అమ్మి మనం ఓటు ఎందుకు వేస్తాం? – భారత దేశ ఎన్నికల భాష!

అభివృద్ధి, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల పేరిట ఆరావళి పర్వతాలను పీక్కుతింటున్న దృశ్యం నేడు బహిరంగ రహస్యం. ముఖ్యంగా రియల్ ఎస్టేట్, మైనింగ్ మాఫియా ఆరావళులను లాభాల గనులుగా మార్చాయి. రాజస్థాన్, హర్యానా ప్రాంతాల్లో అక్రమ రాయి గనులు విస్తృతంగా కొనసాగాయి. ప్రభుత్వ నిబంధనలు, పర్యావరణ చట్టాలను, వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972ను లెక్కచేయకుండా వేల ఎకరాల అటవీ భూమి, జీవ వైవిధ్యత ధ్వంసం చేశారు.

అభివృద్ధి పేరుతో విధ్వంసం

ఢిల్లీఉచీజ= విస్తరణతో గుర్గావ్ , ఫరీదాబాద్, నోయిడా వంటి ప్రాంతాల్లో ఆరావళి పర్వతాలపై రహదారులు, విలాసవంతమైన భవనాలు, ఫార్మ్ హౌస్‌లు పుట్టుకొచ్చాయి. ఆరావళులకు తీవ్రమైన ముప్పుగా మారింది. ఢిల్లీ జనాభా ఒత్తిడి పెరుగుతుండటంతో నగర విస్తరణ పర్వతాల వైపు సాగుతోంది. ఒకప్పుడు అడవులు, జంతువుల నివాసాలుగా ఉన్న ప్రాంతాలు నేడు కాంక్రీట్ అడవులుగా మారాయి. దీని ప్రభావంగా వర్షపు నీటి నిల్వ తగ్గింది, వరదలుఉఎండల తీవ్రత పెరిగింది. ఢిల్లీ వాయు కాలుష్య సమస్యకు ఒక ప్రధాన కారణం ఆరావళుల అటవీ నాశనమేనని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సుప్రీంకోర్టు జోక్యం.. ఆలస్యమైన జాగృతి

ఆరావళుల విధ్వంసాన్ని గమనించిన సుప్రీంకోర్టు పలుమార్లు జోక్యం చేసుకుంది. ఆరావళి ప్రాంతాల్లో మైనింగ్ నిషేధం, పర్యావరణ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేయరాదని స్పష్టమైన ఆదేశాలు (1990ఉ2009) ఇచ్చింది. తరువాత క్రమంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బహుఏజెన్సీ కమిటీ (వీబశ్రీఅ–ూస్త్రవఅషఎ జశీఎఎఱవవ) ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీ ఆరావళుల ప్రస్తుత స్థితిని అధ్యయనం చేసి కీలక సిఫార్సులు చేసింది. వాటిని సుప్రీం కోర్టు సమర్థించి, ముఖ్యంగా ఆరావళి ప్రాంతాల్లో వంద మీటర్స్ ఎత్తు దాటిన పర్వతాలను ఆరావళి పర్వత శ్రేణులుగా గుర్తించాలని చెప్పింది. కొత్త మైనింగ్ లీజులు, రెన్యూవల్స్ ఇవ్వకూడదు అని, లీగల్ మైనింగ్ కూడా శాస్త్రీయ పద్ధతిలో చేయాలని, అక్రమ మైనింగ్ కఠినంగా కట్టడి చేయాలని సూచించింది. ఎక్కడ అడవి జీవులు అధికంగా ఉన్నాయో, నీరు ఎక్కడ భూగర్భంలో కలుస్తుందో అక్కడ మైనింగ్ చేయరాదని సూచించింది. సంరక్షత పర్యావరణ జోన్‌గా ప్రకటించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. కానీ కాగితాల మీద సిఫార్సులు ఉన్నా, క్షత్రస్థాయిలో అమలు మాత్రం నెమ్మదిగా కొనసాగే అవకాశ మెండుగా ఉంది.

గ్రీన్ వాల్ ప్రాజెక్ట్.. ఆశాజనక అడుగు

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 2023ఉ24లో 'ఆరావళి గ్రీన్ వాల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. గుజరాత్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ ప్రాంతాల్లో విస్తరించిన ఆరావళి శ్రేణుల వెంబడి భారీగా వన సృష్టి చేయడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. సుమారు 26 మిలియన్ హెక్టార్ల ప్రాంతంలో పచ్చదనం పెంచడం ద్వారా ఎడారి విస్తరణను అడ్డుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రాజెక్ట్ కేవలం మొక్కలు నాటడానికే పరిమితం కాకుండా, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో జీవ వైవిధ్యాన్ని పునరుద్ధరించాలన్నది ప్రధాన ఉద్దేశ్యం. అయితే ఇది కూడా కేవలం ప్రకటనలకే పరిమితమవుతుందా అన్న సందేహాలు ప్రజల్లో ఉన్నాయి.

ప్రభుత్వ ద్వంద్వ వైఖరి!

ఒకవైపు పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడుతున్న ప్రభుత్వాలు ఆరావళి ప్రాంతాల్లో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం విరుద్ధాభాసంగా కనిపిస్తోంది. అభివృద్ధి అవసరం నిజమే. కానీ అది ప్రకృతి విధ్వంసం మీద ఆధారపడితే, ఆ అభివృద్ధి దీర్ఘకాలికంగా నిలవదు. ప్రభుత్వాలు తక్షణ లాభాలకంటే దీర్ఘకాలిక పర్యావరణ భద్రతను దృష్టిలో పెట్టుకోవాలి. చట్టాలను కఠినంగా అమలు చేయాలి. అక్రమ మైనింగ్, ఆక్రమణలపై రాజకీయ రంగు లేకుండా చర్యలు తీసుకోవాలి.

ప్రజల పాత్ర.. మౌనంగా ఉండకూడదు

ఆరావళుల సంరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. పౌర సమాజం, విద్యావేత్తలు, పర్యావరణ కార్యకర్తలు, మీడియా కీలక పాత్ర పోషించాలి. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఆరావళుల ప్రాధాన్యం గురించి అవగాహన కల్పించాలి. స్థానిక ప్రజలను సంరక్షణలో భాగస్వాములుగా మార్చినప్పుడే ఫలితాలు కనిపిస్తాయి. ఆరావళి పర్వతాలు లేకపోతే ఉత్తర భారతదేశం వాతావరణం తీవ్రంగా మారిపోతుంది. నేటి తరం ఒక నిర్ణయం తీసుకోవాలి. తాత్కాలిక లాభాల కోసం శాశ్వత నష్టాన్ని ఆహ్వానించాలా లేక భవిష్యత్తు తరాలకు సురక్షతమైన ప్రకృతిని అందించాలా? ఆరావళి పర్వతాలు ఈ ప్రశ్నకు మౌనంగా ఎదురు చూస్తున్నాయి.

# దశాబ్ద కాలంగా నెరవేరిన నాగర్‌కర్నూల్ నియోజకవర్గ గిరిజనుల కల....

నాగర్‌కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 07:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గ గిరిజన లంబాడీ ప్రజల దశాబ్దాల కల నేడు సాకారమైంది. బిజినపల్లి మండల కేంద్రంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి ప్రభుత్వం రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బిజినపల్లి మండల కేంద్రంలో గిరిజన లంబాడీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ గత పాలకులు ఎన్నిసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ గిరిజనుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించలేదని విమర్శించారు. కానీ ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గౌరవ ఎమ్మెల్యే, పేదల పెన్నిధిగా పేరుగాంచిన రాజేష్ రెడ్డి కృషితో గిరిజనుల చిరకాల కోరిక నెరవేరిందని పేర్కొన్నారు. అసెంబ్లీలో గిరిజనుల సమస్యలను లేవనెత్తి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి బిజినపల్లి మండల కేంద్రంలో శ్రీ సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఈ నిధుల మంజూరు గిరిజన సమాజానికి చారిత్రక ఘట్టమని, ఇది తమ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని నాయకులు అన్నారు. సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణంతో గిరిజనుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక అవసరాలు తీరుతాయని, భవిష్యత్తు తరాలకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



గిరిజనుల తరపున ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన లంబాడీ సర్పంచులు కేతావత్ సరోజ, మాన్య నాయక్, మునీందర్ నాయక్, మూడవత్ గోపాల్ నాయక్, గోరి భాయి, రాట్లవత్ గోపాల్ నాయక్, కృష్ణ నాయక్, కాట్రావత్ బుజ్జి, చందు లాల్ నాయక్, కేతావత్ లలిత భాయి, రాట్లవత్ విజయ, దిప్ల నాయక్, ఇస్లావత్ పూల్య నాయక్, రామచంద్ర నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాల్యతో పాటు ముఖ్య నాయకులు మూడవత్ గోవింద్ నాయక్, మూడవత్ హన్మ్య నాయక్, ఆంగోత్



లక్ష్మణ్ నాయక్, వి. పాండు నాయక్, బదావత్ పాండు నాయక్, పట్లవాట్ పాండు నాయక్, పట్లవాట్ రాజు నాయక్, దేవుల నాయక్, డెగావత్ రవి నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com